నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
శనివారం | ఫిబ్రవరి 15, 2025 | www.navatelangana.com

ఐదేళ్లలో పాటు అభివృద్ధి, సంక్షేమంపైనే దృష్టి

- దేపల్లిలో బీటీ రోడ్డు శంకుస్థాపనలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



నవతెలంగాణ - నవాబ్ పేట

ఐదేళ్లలో జడ్చర్ల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా సంక్షేమ పథకాలను అమలులో కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని దేపల్లి గ్రామంలో బీటీ రోడ్డు శంఖు స్థాపన కార్యక్రమంలో పాల్గొని రోడ్డు పనులకు వెంటనే జేసీబీతో స్వయంగా ఎంఎల్ఏ పనులను ప్రారంభించారు అతి త్వరలో రోడ్డు పనులు పూర్తి అవుతాయి అని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రజా పాలనలో పైలెట్ ప్రాజెక్టుగా దేపల్లి గ్రామాన్నే ఎంపిక చేయడం జరిగిందన్నారు.దాదాపుగా వందకు పైగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించి వారి యొక్క జాబితాను అధికారులు ఫైనల్ చేశారని గుర్తు చేశారు.ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు తమ గ్రామ అభివృద్ధి కోసం మరెన్నో అభివృద్ధి నిధులను మంజూరు చేసి పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ నాయకులు అండగా ఉంటారని పేర్కొన్నారు. తహసీల్దార్ మండలంలో ఎక్కడైనా ఐదు ఎకరాల స్థలం కేటాయిస్తే మినీ క్రికెట్ స్టేడియాన్ని మండలానికి తీసుకొస్తానని తెలిపారు.మండలంలోని లోకి రేవు, యన్మన్ గండ్ల, నవాబ్ పేట్ చెరువులకు వాకింగ్ ట్రాక్స్ ,మినీ ట్యాంక్ బండ్ గా మారేందుకు కృషి చేస్తానని అన్నారు.నవాబ్ పేట్ మండలం పెద్ద మండలం అని అన్ని గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో సాగేందుకు తీసుకెళ్తానని తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామచంద్రయ్య మార్కెట్ యార్డు చైర్మన్ హర లింగం ముదిరాజ్ఎంపీడీవో జయరాం నాయక్ తహశీల్దార్ శ్రీనివాసులు ఎంపీఓ బద్రు నాయక్ ,ఆర్ ఐ కిరణ్ కుమార్ ,తులసిరాం నాయక్ ,వాసు యా దవ్ ,నర్సింహ చారి, వెంకటేష్ గౌడ్ ,రఘువీరా శర్మ , భూపాల్ రెడ్డి, కోట్ల రాజేష్, శ్రీహరి, కొల్లి నవాజ్ రెడ్డి, నర్సింహులు, బంక వెంకటయ్య, బంక ఆంజనేయులు , యువత అధ్యక్షుడు నీలకంఠం, ప్రేమ్ చంద్ , పద్మమ్మ , జగన్మోహన్ రెడ్డి , రవీందర్ రెడ్డి , ఖాజా మైనోద్దీన్, మైనోద్దీన్ , దేవని ఆనంద్ , కాటమయ్య గౌడ్ , బక్క బాలయ్య, మల్లేష్, సంతోష్ , గోపాల్ , నర్సింహులు, మాదవులు, రాఘవ రెడ్డి మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ బృందంచే అక్షయపాత్ర పరిశీలన



నవతెలంగాణ-నవాబ్ పేట

నవపేట్ మండల కేంద్రములోని అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా స్కూల్ పిల్లల కోసం నిర్వహించే మిడ్ డే మీల్స్, కిచెన్ షెడ్ ను ఢిల్లీ బృందం తనిఖీ చేసి అక్షయపాత్ర వారిని అడిగి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం జిల్లాలోని ఎన్ని మండలాలకు,ఎన్ని స్కూళ్లకు, ఎంతమంది విద్యార్థులకు మీల్స్ సర్వ్ చేస్తున్నారు..తదితర విష యాలపై పిల్లలకు సప్లై చేసే మెటీరియల్ నాణ్యత ఏ విధంగా ఉంది శుభ్రత ఏ విధంగా పాటిస్తున్నారని తదితర అంశాలను పరిశీలించి తృప్తి చెందామని అన్నారు . ఈ కార్యక్రమంలో ఢిల్లీ బృందం సెక్షన్ ఆఫీసర్ మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్ మౌనిక , సెక్షన్ ఆఫీసర్ మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్ ఎండీ మత్తుల్లా ,సెక్షన్ ఆఫీసర్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సోని కుమారి,టీచర్ సురేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నమూన భవనానికి.. ఎమ్మెల్యే భూమిపూజ



నవతెలంగాణ - నవాబ్ పేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా శుక్రవారం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నూతన ఇందిరమ్మ నమూనా భవనానికి ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు సంక్షేమ పథకాల అమలు చేయడంలో భాగంగా ఒక్కొక్క హామీని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. లబ్దిదారుల ఎంపిక చేసి త్వరలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అధికారులు ప్రత్యేక కృషి చేస్తున్నారని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామచంద్రయ్య మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్ , బీఆర్ఎస్ అధ్యక్షుడు మాడెమోని నర్సింహులు , ఎంపీడీవో జయరాం నాయక్ , తహసీల్దార్ శ్రీనివాసులు , ఎంపీఓ భద్రు నాయక్ , ఆర్ ఐ కిరణ్ కుమార్, తులసి రాం నాయక్ , వాసు యాదవ్, రమేష్ గౌడ్ , నర్సింహ చారి , వెంకటేష్ గౌడ్ , రఘువీరా శర్మ , భూపాల్ రెడ్డి , కోట్ల రాజేష్ , శ్రీహరి , సత్యం , కొల్లి నర్సింహులు, నవాజ్ రెడ్డి , నర్సింహులు , బంక వెంకటయ్య, బంక ఆంజ నేయులు , యువత అధ్యక్షుడు నీలకంఠం , జగన్మోహన్ రెడ్డి , రవీందర్ రెడ్డి, ఖాజా మైనోద్దీన్, మైనోద్దీన్, దేవని ఆనంద్, సురేష్ , బక్క బాలయ్య , మల్లేష్ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ - మిడ్జిల్

మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చర్ల కోల లక్ష్మారెడ్డి ని మాజీ ఎంపీపీ సుదర్శన్, జిల్లా నాయకులు బాల్ రెడ్డి , బాలు ఘనంగా సన్మాని ంచా రు. శుక్రవారం మండలంలోని మున్న నూర్ గ్రామంలో బీ ఆర్ఎస్ నాయ కులు కుంభం జైపాల్ రెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో కార్యకర్తలు అందరికీ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాస్ గుప్తా, మండల నాయకులు జగన్ గౌడ్, నవీన్ చారి, రెనయ్య, శ్రీశైలం యాదవ్, బాల్ రాజు, శ్రీశైలం, యాదయ్య, నర్సింహా, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతిని నిర్వహిద్దాం

- మండల అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్

మిడ్జిల్ : మండల కేంద్రంలోని గిరిజన భవనం దగ్గర శనివారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంతు సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరుగు తుందని, మండలంలోని అన్ని గ్రామాల గిరిజన ప్రజాప్రతినిధులు, నాయ కులు పాల్గొని విజయవంతం చేయాలని సంతు సేవాలాల్ సంఘం మండల అధ్యక్షులు జరుపుల శ్రీనివాస్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రాజకీయాలకతీతంగా నిర్వహిస్తున్న జయంతి వేడుకలను విజయ వంతం చేయడానికి తండాల నుంచి గిరిజన యువకులు, మహిళలు, మాజీ మహిళాప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- జిల్లా నాయకులు రాజేశ్వర్



మిడ్జిల్ : తెలంగాణలో ఉన్న ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా నాయకులు రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సుష్మా స్వరాజ్ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. మం డల అధ్యక్షులు నరేష్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు . తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన తెలంగాణ చిన్నమ్మ, కేంద్ర మాజీ మంత్రి, పద్మ విభూషన్ సుష్మా స్వరాజ్ అని కొనియాడారు. 2014 ఫిబ్రవరి 18న లోక్ సభలో బిల్లుపై చర్చలో ప్రధాన ప్రతిపక్ష నేతగా సుష్మా స్వరాజ్ పార్లమెంట్లో పోరాడిన వీర వనిత తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్ పేరు తెలంగాణ రాష్ట్రంలో స్థిర స్థాయిగా నిలిచిపోతుందని చెప్పారు. తెలంగాణ ప్రజల్లో నిలిచిపోతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఆంజనేయులు, లక్ష్మణ్ నాయక్,రాహుల్ నాయక్, అరవింద్, సతీష్ గౌడ్, అరుణ్ కుమార్, సాయి, రజినీకాంత్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జనాభా దామాషా నిష్పత్తిలో బడ్జెట్ కేటాయించాలి

- బీసీజాగృతి సేనవ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్



మహబూబ్ నగర్ : జనాభా దమాషా నిష్పత్తిలో బీసీలకు బడ్జెట్ కేటాయించాలని బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ విజేంద్ర బోయికు వినతి పత్రం అందిం చారు. బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ మార్చి నెలలో ప్రవేశపెట్టే వార్షిక బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వం బిసి లకు జనాభా దామాషా నిష్పత్తిన బడ్జెట్‌లో రూ.50 వేల కోట్ల బడ్జెట్ కేటా యించాలని, బీసీ ఉప ప్రణాళిక ఏర్పాటు చేసి ప్రతి వార్షిక బడ్జెట్‌లో అదనంగా రూ.20వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని, హామీ ఇచ్చిన ప్రభుత్వం గత సంవత్సరం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ లో రూ. 20వేల కోట్ల బడ్జెట్ కేటా యించ కుండా విస్మరించిందని, ఈ వార్షిక బడ్జెట్ లో వాటితో కలిపి బీసీలకు రూ. 40వేల కోట్ల బడ్జెట్ కేటాయించి బీసీ సామాజిక వర్గానికి చెందిన నిరు ద్యోగులకు, చేతివృత్తిదారులకు ఉపాధి కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాకే ఎన్ని కలు నిర్వహి ంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీ.సీ జాగృతి సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, నాయకులు గొడుగు నర్సిములు, జిల్లా నాయకులు గోపాల్, వెంకటేష్, రాజు పాల్గొన్నారు.

కౌలుకేది ఖరారు..!



- జిల్లాల్లో సగానికి పైగానే కౌలు రైతులు
- ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు గాలికి
- పాలేర్లుగా మారుతున్న రైతన్నలు
- హామీల అమలు కోసం ఎదురు చూస్తున్న రైతులు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కౌలు రైతులు లేనిదే పాలమూరు జిల్లాలో సాగు ముందుకు సాగదు. సగం మందికిపైగానే కౌలు రైతులు ఉన్నారు. ముఖ్యంగా మామిడితో పాటు పండ్ల తోటల సాగులో 90 శాతం మంది కౌలు రైతులే ఉన్నారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్‌రెడ్డి కౌలు రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు దాటినా... ఇచ్చిన హామీ నెరవేరలేదు. దిగుబడి లేక గిట్టుబాటు ధర రాక కౌలు రైతులు పాలేర్లుగా మారుతున్నారు. గద్వాల జిల్లా సీడ్‌పత్తి అత్యధికంగా కౌలు రైతులు ఉన్నారు. ఇటు ప్రభుత్వం ఆదుకోక అటు సీడ్ ఎజెన్సీల ఆదరణ లేక పీకల లోతు కష్టాల్లో ఉన్నారు. ప్రభుత్వం వెంటనే ఒక విధానపరమైన నిర్ణయం చేసి కౌలురైతులను ఆదుకోవాలని సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిమాండ్ చేశారు. 1946 నుంచి 1951సాగిన తెలంగాణ సాయుధ పోరాటం వల్ల కౌలుదారి చట్టం వచ్చింది. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ... కోర్టుకు కూడా వెల్లడానికి వీలులేకుండా ఉంది. ఇంత పటిష్టమైన చట్టాన్ని నీరుగారేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. భూస్వాములు సైతం దీనిని అడ్డుకున్నారు. సాగులో ఉన్న ప్రతి రైతుకు పట్టా హక్కులు కల్పించాలని చట్టం చెబుతోంది. 1951లో 56లో ఈ చట్టానికి కొన్ని సవరణలు తెచ్చారు. ఆతర్వాత కౌలు చట్టాలను నిర్వీర్యం చేశారు. అయినా అనేక ఒడిదుడుకుల మధ్య కౌలు రైతులు కష్టాకు ఓర్చి పంటలను పండిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కౌలు రైతులది తీరని కన్నీటి వ్యధగా మారింది. ప్రధానంగా ఉమ్మడి జిల్లాలో కౌలుదారులు లేనిదే సాగు ముందుకు సాగదు. గద్వాల జిల్లాలో సీడ్ విత్తనం కాటన్ పత్తి సాగులో 80 శాతం 56275 మంది కౌలు రైతులు ఉన్నారు. నాగర్‌కర్నూల్‌లో 25756, వనపర్తిలో 12450 మంది, మహబూబ్‌నగర్‌లో 10234, నారాయణపేటలో 10 వేల మంది కౌలు రైతులు ఉన్నారు. వీరంతా సుమారు 9 లక్షల ఎకరాలకు పైగానే సాగు చేస్తున్నారు. సీడ్‌పత్తి , మామిడితో పాటు ఇతర పండ్ల తోటల సాగులో 90 శాతం మంది కౌలు రైతులే ఉన్నారు. గద్వాల జిల్లాలో సీడ్ రైతులు పడే కష్టాలు వర్ణానాతీతం. సరైన దిగుబడి రాక దిగుబడి వచ్చినా... కంపెనీ ఎజెంట్లు గిట్టుబాటు ధర లేక అప్పుల్లో కూరుకపోయారు. ఇక పండ్ల తోటల సాగులోనూ... కౌలు రైతులే ప్రధానం. నాగర్‌కర్నూల్ జిల్లా కోల్లాపూర్, కల్వకోల్, పెంట్లవెల్లి, పెద్దకోత్తపల్లి పరిధిలో 20 వేల ఎకరాల మామిడితోటలు ఉన్నాయి. 100 శాతం కౌలు రైతులే సాగు చేస్తున్నారు. వీటితో పాటు ఇతర బత్తాయి, జామ పంటలను సైతం సాగు చేస్తు న్నారు. పకృతి విపత్తులు వచ్చినప్పుడు ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకోకుండా భూస్వాములకే సహాయ సహకారాలు అందిస్తోంది. ఎన్నికలకు ముందు కౌలు రైతులను ఆదుకుంటామని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పలు పార్టీలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

కౌలు రైతులకు అర్హత పత్రాలు ఇవ్వాలి..



కౌలు రైతులకు అర్హత పత్రాలు అందజేయాలి. పంట రుణం అందజేసి కౌలు రైతులను ఆదుకోవాలి. ముఖ్యంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా కల్పించి పెట్టుబడి సహాయం అందజేయాలి. 420 హామీలు ఇచ్చిన ఆరు గ్యారంటీలకే పరిమితం అవడం సరికాదు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి. లేనిచో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు.

- ఎండీ. జబ్బార్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వనపర్తి.

కౌలు రైతులకు ఎలాంటి సహకారం లేదు..

కౌలు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. ముఖ్యంగా వారిని గుర్తించడానికి భూస్వాములు నిరాకరిస్తారు. వారి అంగీకారం లేనిదే కౌలు రైతులను గుర్తించడం కష్టం. రైతులు అంగీకరిస్తే ప్రభుత్వం నుంచి సహకారం వస్తోంది. అంతవరకు కౌలు రైతులకు ఎటువంటి సహకారం రాదు.

- వెంకటేశ్వర్లు, జేడీఏ మహబూబ్‌నగర్.

సామాజిక ఉద్యమకారుడు పండుగ సాయన్న

- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్
- పాలమూరు వీరుడి ఆశయాలను కొనసాగిస్తాం ఎమ్మెల్యేలు వాకటి శ్రీహరి ,యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ - మహబూబ్ నగర్

పేదల ఆకలి దప్పికలు తీర్చేందుకు ఆనాటి రోజులలోని ఉన్నత వర్గాలపై పోరాడి పేదలకు పంచిన సామాజిక ఉద్యమకారుడు పండుగ సాయన్న అని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్‌రూరల్ మండలంలోని ధర్మాపూర్ గ్రామంలో పండుగ సాయన్న విగ్రహావిష్కరణలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , రచయిత బెక్కెం జనార్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో భూస్వాములు పెట్టుబడుదారులు పాలిస్తున్న రోజులలో పండుగ సా యన్న కండలు కలిగిన వీరుడిగా ఉన్న వాళ్లపై పోరాడి పేదలకు పంచిపెట్టినట్లు అనేక కథలో ఉన్నాయని తెలిపారు. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో పంట పొలాలలో పండుగ సాయన్న పై పనులు చేస్తూ రైతులు వ్యవసాయ కూలీలు పాటలు పాడడం కనిపిస్తుందని తెలిపారు. ఒక్క ముదిరాజు వర్గ నీకే కాకుండా అన్ని కులాల్లోని పేదలకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి పండుగ సాయన్న అని వారు గుర్తు చేశారు. మక్తల్ ఎమ్మెల్యే ఒకటి శ్రీహరి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలమూరు వీరుడు పండుగ సాయన్న ఆశయాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ మండలి డిప్యూటీ చైర్మన్ శ్రీ బండ ప్రకాశ్, పేదల కోసం రాబిన్ హుడ్ గా అవతారం ఎత్తి బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేశారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో అధికా రంలోకి రాగానే అందేశ్రీ రచించిన తెలంగాణ రాష్ట్ర గీతంలో పాలమూరు వీరుడు రాబిన్ హుడ్ పండుగ సాయన్న వీర గాధను పొందుపరిచామని, ప్రతి రోజూ ప్రతి పాఠశాలలో ఆయనను స్మరించుకుంటున్నామని తెలిపారు. అంతే కాకుండా తెలంగాణ యుద్ధ వీరుల చరిత్రను ఈ రాష్ట్ర గీతంలో పొందు పరచుకోవడం జరిగిందని, ప్రతి రోజూ మన రాష్ట్రంలోని పాఠశాలల్లో ఆ మహా వీరుల చరిత్ర ను గుర్తు చేసుకుంటూ వారిని స్ఫూర్తిని పొందుతున్నారని స్పష్టం చేశారు. బీసీ లకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించడానికి మళ్లీ ఒకసారి కుల గణన చేస్తున్నామన్నారు. రిజర్వేషన్ లను కోర్టులు ఆమోదించాలంటే చట్టబద్ధత కల్పిం చాలని స్పష్టం చేశారు. గతంలో సర్వే లో ఎవరైనా తమ వివరాలను ఇవ్వక పోయినా ఈసారి సర్వేలో పాల్గొని సర్వేకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సంద ర్భంగా బెక్కెం జనార్ధన్ రచించిన పండుగ సాయన్న పుస్తకాన్ని ముఖ్య అతిథులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ఎస్ పి వెంకటేష్, బెక్కెం జనార్ధన్, మెట్టుకాడి ప్రభాకర్, టివి కృష్ణ, మైత్రి యాదయ్య, నాగరాజు , లక్ష్మి నారాయణ, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, రాజు గౌడ్, చంద్రమౌళి, బోల యాదయ్య, జి.యాదయ్య, తిరుపతయ్య , రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

భవిష్యత్ బాగుండాలంటే చదువుకోవాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మీ భవిష్యత్ బాగుండాలంటే మంచిగా చదువుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని ధర్మాపూర్, కోడూరు రామచంద్రాపూర్ కోటకద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివే పదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఉచితంగా డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాటాడుతూ సమయం చాలా విలువైనదని, సమయాన్ని వృధా చేయకుండా, రానున్న పదవతరగతి వార్షిక పరీక్షలకు మీరు సన్నద్ధమై ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. మహ బూబ్ నగర్ నియోజకవర్గంలోని విద్యార్థులకు మాత్ర మే డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ అందు బాటులో ఉన్నాయని , మహబూబ్ నగర్ నియో జక వర్గంలో చదివే విద్యార్థులు ప్రపంచంతో పోటీపడాలనే లక్ష్యంతో విద్యలో రాణించాలని చెప్పారు. ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను కేవలం మన మహబూబ్ నగర్ విద్యార్థులకు మాత్రమే అందిస్తున్నామని ఆయన తెలిపారు. ధర్మాపూర్ ఉన్నత పాఠశాల లో తాగునీటి ఇబ్బం దులు ఎదుర్కొంటున్నా విద్యార్థుల కోసం పదిహేను రోజుల్లో నూతనంగా ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ఏర్పా టు చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల్లో అత్యవ సరమైన అభివృద్ధి పనులకు ఎస్టిమేషన్స్ చేయిం చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు .ఈ కార్యక్రమంలో జీ హెచ్ ఎం కృష్ణయ్య జీ హెచ్ ఎం వెంకటేశ్వర్లు , సీఎంఓ బాలుయాదవ్, డీఈఓ ప్రవీణ్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ధర్మాపూర్ నర్సింహారెడ్డి, రాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ భద్రతపై వన్డే ఆన్‌లైన్ వర్క్‌షాప్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పండుగ శుక్రవారం ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాలలో గురువారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ , కమ్యూనికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం సైబర్ భద్రతపై వన్డే ఆన్లైన్ వర్క్ షాప్‌లో భాగంగా కళాశాలలోని బోధన,బోధ నేతర సిబ్బంది ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాన్ ఇండియా స్థాయిలో భారీ సైబర్ సెక్యూరిటీ అవగాహన ప్రచార నేపథ్యంలో భాగంగా దేశవ్యాప్తంగా బాధ్యతయుతమైన ఇంటర్నెట్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూనే సురక్షితమైన ఆన్‌లైన్ పద్ధతులు, సైబర్ భద్రత కీలక సైబర్ బెదిరింపులు సమర్థవంతమైన ఉపశమన వ్యూహాలపై ఇంటర్నెట్ వినియోగదారులకు విస్తృత అవగాహన కల్పించడం ఈ ప్రచార లక్ష్యం అంటూ ఆన్‌లైన్లో సురక్షితంగా ఉండటం, డిజిటల్ వినియోగదారులకు అవసరమైన సైబర్ భద్రత పద్ధతులు అనేవి వ్యక్తులు, సంస్థలు ఇంటర్నెట్ ఉపయోగిస్తున్నప్పుడు తమను తాము రక్షించుకోవడానికి ఉపయోగించే వ్యూహాలు , పద్ధతులను సూచిస్తూ సైబర్ దాడులు, గుర్తింపు దొంగతనం, మోసాలు వంటి సంభావ్య ముప్పులపై తెలుసుకోవడం, ఒకరి డిజిటల్ పాస్వర్డ్ సురక్షితంగా ఉందని నిర్ధారించుకోవడం, ఈ వర్క్ షాప్ ఆపదలను నివారించడానికి, సురక్షితమైన ఆన్‌లైన్ అనుభవాన్ని సాంకేతికతను సురక్షితంగా ,బాధ్యతాయుతంగా ఉపయో గించడం వంటి విషయాల పట్ల కళాశాల సిబ్బంది అవగాహన ఏర్పరచుకోవడం జరిగిందని, ప్రస్తుతం ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్న కొద్ది సైబర్ మోసాలు అంతకంతకు పెరుగు తున్నాయని, అమాయకుల్ని టార్గెట్ చేసుకొని సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారన్నారు. ఏమాత్రం అనుమానం రాకుండా ఖాతాల్లో డబ్బును ఊహకందని రీతిలో లూటీ చేసేస్తున్నారన్నారు. సైబర్ మాయాజాలంతో సామాన్యులనే కాదు ప్రముఖుల్ని సైతం బురిడీ కొట్టిస్తున్న అనేక ఘటనలు వెలుగు చూస్తున్నయి. ఈ నేపథ్యంలో సైబర్ భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచి మోసాల బారిన పడకుండా తెలంగాణ ప్రభుత్వం సైబర్ భద్రతపై ముఖ్యంగా ఉద్యోగస్తుల్లో అవగాహన పెంచడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్. పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్, డాక్టర్.శ్రీదేవి, ప్రకాష్, డాక్టర్ లక్ష్మీనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

బర్డ్‌ఫ్లూతో బయం లేదు..

- రంగంలోకి దిగిన రాపిడ్ రెస్పాన్స్ టీంలు
- వాహనాలతో పాటు ఫాంలో పనిచేసేవారు షానిటైజ్ చేసుకోవాలి
- వలస, నీటి పక్షుల ద్వారా బర్డ్‌ఫ్లూ వైరస్
- చనిపోయిన కోళ్లను పూడ్చివేసి వైరస్ సోకకుండా నివారించాలి
- రమేష్, జిల్లా పశువైద్యాధికారి నాగర్‌కర్నూల్

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



జిల్లాలో ఇప్పటి వరకు బర్డ్‌ఫ్లూ లక్షణాలు కల్గిన కోళ్లు బయట పడలేదు. వైరస్ ఉందని కోడి మాంసం తినరాదన్న పుకార్లు నమ్మరాదు. వాహనాలతో పాటు షెడ్‌లో పనిచేసేవారు సైతం షానిటైజ్ చేసుకోవాలి. వలస నీటి పక్షుల ద్వారా ఈ వైరస్ సోకే ప్రమాధం ఉంది. చనిపోయిన కోళ్లను గుంత తవ్వి పూడ్చి వేయాలి. ఇప్పటి వరకు జిల్లాలో బర్డ్‌ఫ్లూతో ఎలాంటి ప్రమాదం లేదని నాగర్ కర్నూల్ జిల్లా పశు వైద్యాధికారి రమేష్ పేర్కొన్నారు. బర్డ్ ఫ్లూ వస్తుందని ప్రచా ర క్రమంలో నవతెలంగాణ పశు వైద్యాధికారితో ప్రత్యేక ఇంటర్వ్యూ..

నవ : బర్డ్ ఫ్లూ వ్యాధి వల్ల కోళ్లు చనిపోతున్నాయని ఆ కోళ్లను తింటే... ప్రజలకు వ్యాధి సోకుతుందన్న ప్రచారంపై మీ అభిప్రాయం.

ఏడీ : జిల్లాలో ఇప్పటి వరకు బర్డ్ ఫ్లూ వ్యాధి లక్షణాలు ఎక్కడా కనిపంచడం లేదు. ముఖ్యంగా ఈ వ్యాధి సోకితే వందల కోళ్లు చనిపోతుంటాయి. పక్క రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్‌లో ఈ వ్యాధి సోకింది. అక్కడి నుండి మన జిల్లాకు వైరస్ సోకిన కోళ్లను రానివ్వకుండా చెక్‌పోస్టుల దగ్గర చర్యలు తీసు కుంటున్నారు. కోడి మాంసం తింటే ఎలాంటి వైరస్ సోకదు. ప్రజలు నిశ్చిం తంగా కోడి మాంసం తినవచ్చు. ఎవరికి ఎటువంటి సందేహం అవసరం లేదు.

నవ :వైరస్ నివారణకు మీరు ఎలాంటి జాగ్రతలు తీసుకుంటున్నారు.?

ఏడీ : బర్డ్‌ఫ్లూ వైరస్ రాకుండా కోళ్లఫారాల రైతులను చైతన్యం చేస్తున్నాం. ముఖ్యంగా ఇప్పటికే రాపిడ్ రెస్పాన్స్ టీంలు ఏర్పాటు చేశాము. ప్రతి రోజు పౌల్ట్రీలను పరిశీలిస్తున్నారు. చనిపోయిన కోళ్లను పరిశీలించి చనిపోవడానికి గల కారణాలు రోగ నిర్ధారణ చేస్తున్నారు. ఒక వేల అలాంటి వైరస్ వస్తే.. వెంటనే నివారణ చర్యలు తీసుకుంటారు.

నవ : వైరస్ ప్రధానంగా కోళ్లకు ఎలా వస్తోంది..?

ఏడీ : ప్రతి కోళ్ల ఫారంలో బయోసెక్యూరిటీ లేక పోవడం వల్ల ఈ వ్యాధి సోకే అవకాశం ఉంది. ఫాం లోనికి బయటకు ఎవరు వచ్చినా.. షానిటైజ్ చేసుకోవాలి. కోళ్ల ఫారాలకు వచ్చే వాహనాలతో పాటు కొత్త వ్యక్తులు కోళ్ల ఫారాలకు దూరంగా ఉండాలి. వాహనాలకు సైతం షానిటైజ్ చేయాలి. కోళ్ల ఫారాలు ఎప్పుడైనా 35 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు ఉండేలా చూసుకోవాలి. ఏయిర్ కండీషన్ ఫాంలో ఈ వైరస్ తక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. వేసవిలో ఫాం ఎల్లప్పుడు చల్లగా ఉండేలా చూసుకోవాలి. లోన పగ్గర్స్ ఉండాలి. కోళ్లకు స్వేధ గ్రంధులు ఉండవు అందుకే ఉష్ణోగ్రతలు తట్టుకోవు. వేసవిలో షెడ్డుపైన లోపల స్పింక్లర్ల ద్వారా నీటిని చల్లేలా చేయాలి. చనిపోయిన కోళ్లను డెడ్‌పిట్‌లో వేయాల్సిఉంది. కుక్కలు తినకుండా పూడ్చివేయాలి. లేనిచోచని పోయిన కోళ్లను కుక్కలు ఇతర ప్రాంతాలకు తీసుకెలితే వైరస్ త్వరిత గతిన ఇతర కోళ్లకు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయి. కోళ్లఫారాలలో తిరిగేవారు బయట తిరగరాదు. బయట తిరిగే వారు ఫారంలోకి రాకుండా చూడాలి. ఈ వైరస్ హెచ్5ఎన్1 గా నిర్ధారించారు. ఈ వైరస్ హైపాడోజనిక్ లోపాదోజనిక్ గా ఉంటుంది.

నవ : సిబ్బంది తీసుకునే చర్యలు ఏమిటీ..?

ఏడీ : పౌల్ట్రీ రైతుల కోసం 040 2314876 ఉచిత టోల్ ప్రీ ద్వారా సమాచారం తీసుకోవాలి. రైతుల సమస్యలను సిబ్బందితో వివరించి న్యాయం పొందాలి. ముఖ్యంగా వలసల పక్షులు, నీటి పక్షుల వల్ల ఈ వ్యాధి సోకే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా వేసవి కాలం ప్రారంబ దశలో అనేక వ్యాధులు సోకే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కోళ్లకు కొక్కెర వ్యాధి తరుచుగా సోకుతుంది. ఆర్‌డి వ్యాక్సిన్ వేసి వ్యాధుల నుంచి కోళ్లను కాపాడుకోవాలి.

నవ : ప్రభుత్వం నుంచి ఏమైనా సహకారం ఉందా..?

ఏడీ : కోళ్లపారాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సబ్సిడీలు లేవు. రోగ నివారణకు త్వరలోనే మందులు వస్తాయి. దాన సైతం ఇవ్వడం లేదు. నేషనల్ లైప్ స్టాక్ మిషన్ వారు 50 శాతం సబ్సిడీ కింద కోటీ, రూ.50లక్షలు ఆర్థికసాయం చేస్తున్నారు.

గొర్రెలు,బర్రెలు, నాటు కోళ్లు అందజేస్తున్నారు.

నవ : జిల్లాలో పశుసంపద ఎంత ఉంది. వీటి సంవరక్షన ఎలా ఉంది. ఈ విధానం వల్ల ఎవరు లాభ పడతారు..?

ఏడీ : జిల్లాలో కోళ్లు 30 లక్షలు ఉన్నాయి. 200ఫారాలు ఏర్పాటు చేశారు. తెల్ల పశువులు 2 లక్షలు, నల్లవి లక్ష, గొర్రెలు 8 లక్షలు, మేకలు 2 లక్షలు ఉన్నాయి. జిల్లాలో ఇంటిగ్రేషన్ కోళ్లపెంపకుం అనే విధానం ఉంది. ఇందులో చిక్స్, పీడ్, మెడిసన్, స్టాప్ కంపెనీల వారే సమకూర్చుతారు.40 రోజుల పాటు పెంచి పోషిస్తే... ఒక కోడికి ఆరు నుంచి రూ. 10ల వరకు రైతుకు అందజేస్తారు. ఈ విధానం వల్ల ఇరువురికి లాభ దాయకమనే చెప్పవచ్చు. ముఖ్యంగా కోట్లు ఖర్చు పెట్టి మార్కెట్‌లో ధరల స్తిరీకరణ లేక నష్టాల పాలువుతున్న రైతులకు ఈ ఇంటిగ్రేషన్ మంచిదనే చెప్పవచ్చు. రైతులకు అధిక లాభాలు రాకుండా మోస్తరుగా ఆదాయం ఉంటుందనే విమర్శలు ఉన్నాయి.

బాధిత కుటుంబానికి పరామర్శ

మిడ్జిల్ : మండలంలోని వేముల మాజీ సర్పంచి శంకర్‌నాయక్ తండ్రి మరణించడంతో పెద్ద గుడ్ల తండాలో శంకర్‌నాయక్ కుటుంబానికి పరామర్శించి ఓదార్చారు. శుక్రవారం హర్ష్య నాయక్ మృతదేహానికి నివాళులర్పించారు. హర్ష్య నాయక్ మరణం శంకర్ నాయక్ కుటుంబానికి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు జరుపుల శ్రీనివాస్ నాయక్ అన్నారు. కుటుం బానికి పెద్దదిక్కుగా ఉంటూ కుటుంబాన్ని అన్ని విధాలుగా చూసుకున్నారని తెలిపారు. పరామర్శి ంచిన వారిలో సీతారాం నాయక్, నాన్ నాయక్, లక్ష్మణ్ నాయక్, తిరుపతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శనివారం | ఫిబ్రవరి 15, 2025 | www.navatelangana.com

రేడియాలజిస్టును నియమించేంత వరకు దశలవారీ పోరాటాలు చేస్తాం

• ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు



నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి జిల్లా మాత శిశు సంరక్షణ కేంద్రంలో రేడియాలజిస్టును నియమించే వరకు దశల వారి పోరాటాలు నిర్వహిస్తామని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాయిలీల, లక్ష్మి అన్నారు. జిల్లా మాత శిశు సంరక్షణ కేంద్రంలో రేడియాలజిస్టును నియమించాలని ఐద్వా ఆధ్వర్యంలో మూడు రోజులపాటు రిలే దీక్షలు చేపట్టారు. ఆస్పత్రిలో ప్రాథమిక వైద్య సదుపాయాల్లో తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని, రేడియాలజిస్టును తప్పకుండా నియమించాలని డిమాండ్ చేశారు.

డీఎంహెచ్‌ఓ శ్రీనివాసులుకు వినతి..

ఆస్పత్రిలో ప్రాథమిక వైద్య సదుపాయాల కొరత కారణంగా గర్భిణీలు, శిశువులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, డాక్టర్‌ను వెంటనే నియమించాలని ఐద్వా రాష్ట్ర నాయకులు కందికొండ గీత, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గద్వాల సాయిలీల, లక్ష్మిలు డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాస్‌ను కోరారు.

మూడవ రోజు దీక్షలకు రాష్ట్ర కమిటీ మద్దతు..

జిల్లావ్యాప్తంగా పేద ప్రజలు, గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలకు యంత్రాలు ఉండి డాక్టర్స్ లేక అవస్థలు పడుతున్నారని 5వ రాష్ట్ర సహాయ కార్యదర్శి కందికొండ గీత అన్నారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులను నియమించాలన్నారు. రేడియాలజిస్ట్ నియామకం చేపట్టకుంటే దశలవారీగ వివిధ రూపాల్లో ఐద్వా పోరాటాలకు సిద్ధం అవుతోందన్నారు.

రేడియాలజిస్ట్ నియామకానికి కృషి..

ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలతోపాటు జిల్లా ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలన్నింటిపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, రేడియాలిస్టును అపాయింట్‌మెంట్ చేసే విధంగా కృషి చేస్తామని డీఎంహెచ్‌ఓ హామీ ఇచ్చారు. దీక్షలో శాంతమ్మ, రేణుక, కవిత, రాణి, చిట్టెమ్మ, మంజుల, మాణిక్యమ్మ, మణెమ్మ పద్మ టౌన్ కార్యదర్శి పరమేశ్వర చారి, కురుమయ్య, గంధం గట్టన్నా, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ ఏంటి నెంబర్ గంధం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల్ల గ్రామం మీదుగా వెలగొండ వరకు, బుసిరెడ్డి పల్లి వరకు ఉండే రైతుల పంట పొలాల రోడ్డు పనులను రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం ఉపాధి హామీ అధికారులు, జిమెయిల్ ఇంజనీరింగ్ అంజన్ రెడ్డి ఏపీవో శేఖర్ గౌడ్, నాగర్‌కర్నూల్ పర్యాటక అధికారి కల్వరాళ్ల నరసింహ, టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్, పంచాయతీరాజ్ శాఖ అధికారులో పరిశీలన చేశారు. మట్టి రోడ్డు ఉన్న రైతులకు పంట పొలాలకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉండడంతో రోడ్డు మరమ్మత్తు చేసి వెడల్పు చేయాలని మంత్రి దృష్టికి ఆయా గ్రామాల రైతులు గతంలో తీసుకువెళ్లారు. మంత్రి జూపల్లి స్పందించి అధికారులకు ఆదేశించడం అధికారులు వచ్చి రోడ్డు వెడల్పు కొలతలు తీసుకొని పరిశీలన చేశారు.

క్రీడాకారులు మరెన్నో అవార్డులు పొందాలి

• మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేసిన వడ్డె రాములు



నవతెలంగాణ - మదనపురం

కొత్తకోట మండల కేంద్రంలో శుక్రవారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ జరిగింది.మ్యాచులో డామినేటర్స్ టీంపైన బావర్చి వారియర్స్ గెలు పొందినట్లు మదనపురం మండల కాంగ్రెస్ నాయకులు వడ్డె రాములు తెలిపారు. బ్యాటింగ్, బౌలింగులో ఆల్ రౌండ్ ప్రతిభను కనబర్చిన బావర్చి వారియర్స్ సభ్యులు గణేష్‌కు వడ్డె రాములు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందజేసి అభినందించారు. క్రికెట్ ఆటలలో మంచి ప్రతిభను కనపర్చి మరెన్నో అవార్డులు పొందాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బావర్చి మహేష్, క్రీడాకారులున్నారు.

బీఆర్ఎస్ నాయకుడు మృతి



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామానికి చెందిన మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, తండ్రి నాగిరెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటీసీ కృష్ణయ్య యాదవ్ నాగిరెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కరుణాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరి వెంట మండల బీఆర్ఎస్ అధ్యక్షులు బిట్లి యాదగిరి, మాజీ సర్పంచ్ కోట్ల తిరుపతయ్య, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు శాంతమూర్తి, నాయకులు చింతకాయల శ్రీనివాసులు తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వనపర్తి రూరల్ : నాయి బ్రాహ్మణ నాయకులు పసుపుల వెంకటేష్ మాతృమూర్తి ముత్యాలమ్మ అనారోగ్యంతో మరణించిన విషయాన్ని మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి తెలుసుకొని ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపి దహన ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట నందిమల్ల అశోక్, సదుర్ల రమేష్, నాయి బ్రాహ్మణ నాయకులు సదుర్ల చిన్న ఆంజనేయులు, మోహన్, సంపత్, ఆనంద్, శ్రీనివాసులు తదితరులున్నారు.

వివాహ రిసెప్షన్‌లో కాంగ్రెస్ నాయకులు

వీపనగండ్ల : చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారు గ్రామానికి చెందిన మోహన్ గౌడ్ ఆహ్వానం మేరకు వారి కుమారుడు కార్తీక్ గౌడ్ వివాహ రిసెప్షన్ కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ పెద్దమారు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ నరేందర్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు, తిరుపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.



సంత్ సేవాలాల్ జయంతిని విజయవంతం చేయండి

• తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాల్య నాయక్



నవతెలంగాణ - వీపనగండ్ల

జిల్లాలోని ఆయా గిరిజన తండాల్లో శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.బాల్య నాయక్ అన్నారు. పానగల్ మండల కేంద్రంలోని తెల్లరాళ్లపల్లి తండాలో గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని గిరిజనకులకు పిలుపునిచ్చారు. సేవాలాల్ సామాజిక విప్లకారుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు చిట్టెమ్మ, శాంతమ్మ, సీతమ్మ, సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పీఎం శ్రీ, సర్వ శిక్ష అభియాన్ నిధుల నివేదికలు ఇవ్వండి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి





నవతెలంగాణ-వనపర్తి

కేంద్ర ప్రభుత్వం ద్వారా జిల్లాకు మంజూరు అయిన పీఎం శ్రీ, సర్వ శిక్ష అభియాన్ కింద మంజూరు అయిన నిధులను ఫిబ్రవరి 20లోగా వంద శాతం ఖర్చు చేసిన నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఎడ్యుకేషన్ సెక్రటరీ డాక్టర్ యోగితా రాణా శుక్రవారం జిల్లా కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా



డాక్టర్ యోగితా రానా మాట్లాడుతూ పీఎం శ్రీ, సర్వ శిక్ష అభియాన్ కింద ప్రతి సంవత్సరం పాఠశాలల్లో మౌలిక వసతులు, క్షేత్రస్థాయి పరిశీలనల కోసం విడతల వారీగా నిధులు విడుదల చేస్తుందని, కానీ చాలా జిల్లాలో 50శాతం సైతం ఖర్చు చేయడం లేదని చెప్పారు. నిధులు ఖర్చు చేసి యూటిలైజేషన్ సర్టిఫికెట్ పంపిస్తే తిరిగి నిధులు విడుదల చేస్తారని తెలిపారు. అనంతరం కలెక్టర్ సమీక్ష నిర్వహిస్తూ గ్రీన్ స్కూల్, ఆత్మ రక్షణ, క్షేత్రస్థాయి పరిశీలన, మౌలిక సదుపాయాలు, స్పోర్ట్స్, సైన్స్ బడ్జెట్ తదితర విభాగాలకు లక్షల్లో నిధులు విడుదల చేయడం జరిగిందని, వాటి ఖర్చులు మాత్రం జరగటం లేదన్నారు. ఫిబ్రవరి, 20లోపు నిధులు అన్ని ఖర్చు చేయాలని ఎంఈఓలు, పీఎం శ్రీ, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పీఎం శ్రీ కింద జిల్లాలో (6) ప్రాథమిక పాఠశాలలు, 15 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. పీఎం శ్రీ పాఠశాలలు వారం రోజుల్లో నిధులు ఖర్చు చేసి నివేదిక ఇవ్వాలని, ఆపార్ నమోదు సైతం త్వరగా పూర్తి చేయాలని ఎంఈఓలను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఘనీ, మండల విద్యా అధికారులు, పీఎం శ్రీ ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ రాజ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం


• ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



నవతెలంగాణ - పెబ్బేరు

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు మండలంలోని తోమాలపల్లి, వైశాఖాపురం, రామమ్మపేట, రాంపురం, యాపర్ల, గుమ్మడం, తిప్పాయిపల్లి, శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లి గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణాలు, డ్రైనేజీ నిర్మాణాలు, రాంపురం నుంచి నేషనల్ హైవే వరకు బీటీ రోడ్డు, గుమ్మడం క్రాస్ రోడ్డు నుంచి తిప్పాయిపల్లి వరకు బిటి రోడ్డు, వైశాఖపూర్ లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, గ్రంథాలయ నిర్మాణానికి, శంకుస్థాపనలు చేశారు. పలు గ్రామాలలో లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పెబ్బేరు పురపాలక కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ రేవంత్ సారధ్యంలోని తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందని అన్నారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీల కాలనీలకు సీసీ రోడ్డు డ్రైనేజ్ నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందినట్లని ఆ దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ గౌని ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాసులు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, రంజిత్ కుమార్ సురేందర్ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, రామచంద్రారెడ్డి దయాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, గోవింద నాయుడు, రామకృష్ణ, తిరుపతయ్య వినయ్, రాములు యాదవ్, సత్యనారాయణ రెడ్డి, బాలరాజు, భగవంతు, డి వెంకటేష్, రంగన్న, రాములు, శివకుమార్, రమేష్, చంటి, వెంకటన్న తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

డీసీసీబీ జిల్లా అధ్యక్షులు పదవీకాలం పొడిగింపు



నవతెలంగాణ-వనపర్తి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ అధ్యక్షుడి పదవీ కాలాన్ని పొడిగి స్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మామిళ్ళపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి 6 నెలల క్రితమే చైర్మన్‌గా ఎంపికై ఆయన పదవీకాలం ముగిసింది. దీంతో మరో 6 నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ అధ్యక్షులు మామిళ్ళ పల్లి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా 12మంది ఎమ్మెల్యే లకు డీసీసీబీ మహబూబ్‌నగర్ పక్షాన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షుల తరపున వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి కాలాన్ని తాను ప్రమాణ స్వీకారం చేసి 6 నెలలు పూర్తయిన సందర్భంలో మరో 6 నెలలు పొడిగించి రైతులకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఇంకా బలోపేతం చేసి కొత్త బ్యాంకులను ఓపెన్ చేసి యూపీఐ మొబైల్ బ్యాంకింగ్ సేవలను తీసుకురావడానికి ప్రయ త్నం చేస్తానన్నారు. బ్యాంకు టర్నోవర్ రూ.2వేలు కోట్ల వరకు తీసుకెళ్లడానికి భవిష్యత్తులో ఇంకా కొత్త పాలసీలను ప్రవేశపెట్టి రైతులకు మరింత బలోపేతం చేయడానికి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఒకే ఈతలో ఐదు మేక పిల్లలు



నవతెలంగాణ-మదనాపురం

మండల కేంద్రానికి చెందిన తై బజార్ బోయ వెంకటన్న యొక్క మేకకు శుక్రవారం ఒకే ఈతలో ఐదు మేకపిల్లలు జన్మించినట్లు గ్రామస్తులు తెలిపారు. రెండు కొదమ పిల్లలకు, మూడు పోతు పిల్లలకు మేక జన్మని చ్చినట్లు తెలిపారు. పుట్టిన ఐదు మేక పిల్లలు ఆరోగ్యంగా ఉన్నాయని యజమాని బోయ వెంకటన్న వెల్లడించారు. ఒకే ఈతలో పుట్టిన ఐదు మేక పిల్లలను గ్రామస్తులు చూసి ఇలాంటివి చాలా అరుదుగా ఉంటాయన్నారు.

విద్య, వైద్యాలయాల్లో ప్రేరణాత్మక చిత్రలేఖనం







నవతెలంగాణ - వనపర్తి

విద్యా వైద్య కేంద్రాల్లో విద్యార్థులకు అటు రోగులకు ఆహ్లాదకరాన్ని పంచుతూ తమ ఆశయాలను నిరంతరం గుర్తు చేసుకుంటూ ప్రేరణ పొందాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఇటీవల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ వైద్యశాల, మెడికల్ కళాశాలల వద్ద కలెక్టర్ అందమైన వాల్ పెయింటింగ్స్ వేయించారు. విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రంవరకు పాఠశాలలో ఉంటూ జ్ఞానాన్ని ఆర్జిస్తు తమ ఆశయ సాధన కోసం కృషి చేస్తుంటారని పేర్కొన్నారు. అలాంటి పవిత్రమైన ప్రదేశాన్ని పిల్లల ఆశయాలకు అనుగుణంగా వారి కొత్త ఆలోచనలు, ప్రేరణ కలిగించే విధంగా అందమైన చిత్రలేఖనం చేయించాలనుకున్న కలెక్టర్ హైదారాబాద్‌లో ఉండే విజయ్ స్వాతితో మాట్లాడి అందమైన చిత్ర లేఖనం చేయించారు. అదేవిధంగా ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు పరిసరాలు అందంగా కనిపించేందుకు వైద్యశాలకు, మెడికల్ కళాశాలకు సైతం ప్రేరణాత్మక చిత్ర లేఖనం చేయిస్తున్నారు. ఇది మన వనపర్తి జిల్లాకు చిరస్మరణీయంలాంటిదని విద్యా, వైద్యశాఖ అధికారులు కొనియాడారు.

రక్త నమోనాల సేకరించి, నిర్ధారించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

• డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాసులు



నవతెలంగాణ - వీపనగండ్ల

గ్రామాలలో ప్రజల రక్త నమూనాల సేకరించి వ్యాధిగ్రస్తులై వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసి, ఏఎన్ఎం, వైద్య సిబ్బందికి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ మధుమే అనుమానిత కేసులు ఆన్‌లైన్‌లో ఎంట్రీ గురించి, ఆస్పత్రిలో ప్రసవాల మెరుగుపరచాలని, అవసరమైతే ఆపరేషన్లు చేయాలని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రాజశేఖర్‌లకు డాక్టర్లకు ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్లు హిమవర్ధన్, డాక్టర్ కరుణశ్రీ, భాగ్య శ్రీ, శ్వేత, సూపర్వైజర్స్ దయామని కేశవులు, కలమ్మ, రాములు, జాంగిర్ హెచ్‌ఏ, ఏఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దామోదర సంజీవయ్య జయంతి వేడుకలు



నవతెలంగాణ-వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి దామోదర సంజీవయ్య 104వ జయంతి వేడుకలను స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ 38ఏళ్ల వయసులో తొలి దళిత ముఖ్యమంత్రిగా పనిచేశారని, రాజాజీ మంత్రివర్గంలో మంత్రిగా, నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో మంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగాను, 1960 లో ముఖ్యమంత్రిగా పనిచేశారని ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న రోజులలో ఉత్తరాంధ్ర ప్రజల కోసం శ్రీకాకుళం వంశధార ప్రాజెక్టును, శ్రీకాకుళం జిల్లాలో వంశధార, స్వర్ణముఖి, ప్రాజెక్టులను, పరిశ్రమలకు నీటి వసతిని సమకూర్చారని రాయలసీమ ప్రాంతంలో అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారని, సంజీవయ్య సాగర్ ప్రాజెక్టు ద్వారా కోడుమూరు, పత్తికొండ, నియోజకవర్గం ప్రజలకు తాగునీరు, సాగునీటి వసతి కల్పించబడిందని, గుంటూరు జిల్లా పులిచింతల ప్రాజెక్టును కూడా ఈయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేశారని ఆయన గుర్తు చేశారు. ఈయన హయాంలో ఆరు లక్షల బంజర భూమిని పేదలకు పంచారన్నారు. వృద్ధాప్య జీవనభృతిని కార్మికులకు బోనస్ ఇచ్చే పద్ధతిని అవినీతి నిరోధక శాఖ ఏర్పాటును, ప్రభుత్వ కార్యాలయాలు, ఉత్తర ప్రత్యుత్తరాలు ఉత్తర్వులు జారీ చేశారని చట్టాలను సరళతరం చేయడానికి తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు చేయడానికి లా కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. సికింద్రాబాద్, హైదరాబాద్ వేర్వేరు కార్పొరేషన్‌లో ఉన్న వాటిని ఏకం చేసి గ్రేటర్ హైదరాబాద్ జీఎంసీ లాగా ఏర్పాటు చేశారని హైదరాబాద్‌లో నాంపల్లి ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారని, కమల నెహ్రూ మహిళ కళాశాలలను ఈయన ఏర్పాటు చేశారని, దేశంలో తొలి మహిళా పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేశారని, చర్మకారుల సంక్షేమ, పారిశ్రామిక అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి ఆయన దృష్టికి దర్శనాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్ సౌకర్యం అమలుపరిచి దామోదర సంజీవయ్య మద్రాసు రాష్ట్రంలో మంత్రిగాను ఆంధ్ర రాష్ట్రంలో మంత్రిగాను ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగాను, ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొనసాగిన మహోన్నత వ్యక్తి దళిత వర్గాల ఆశాజ్యోతి భారత దేశ ప్రజలకు ప్రధాత నీతికి నిజాయితీకి క్రమశిక్షణకు మారుపేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భూరోజు గిరిరాజాచారి, నాయకంటి నరసింహ శర్మ, వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, పెద్దమందడి మాజీ జడ్పీటీసీ మెంబర్ కొమ్ము వెంకటస్వామి, మద్దిలేటి, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

వంట పాత్రల కొనుగోలు కై టెండర్ల ఆహ్వానం

నవతెలంగాణ - వనపర్తి రూరల్

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం కింద పాఠశాలలలో వంట పాత్రల కొనుగోలు, పాఠశాలలకు సరఫరా చేయుటకు గాను ఆసక్తిగల టెండర్దారుల నుంచి సీల్డ్ టెండర్లు కోరడంమైనదని జిల్లా విద్యాశాఖ అధికారి ఘని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్ పత్రాల కొరకు ఈనెల 17 నుంచి 22 వరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. టెండర్ల సమర్పణకు చివరి తేదీ ఈ నెల 22 సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని తెలిపారు.ఈనెల 24న సాయంత్రం 4గంటలకు కలెక్టర్ కార్యాలయంలో తెరవడం జరుగుతుందని తెలిపారు.ఫారం, ఈఎండి డిమాండ్ డ్రాఫ్టలను కార్యాలయంలో లభిస్తాయని టెండర్ ఫారం ధర రూ.5వేలు ఉంటుందని, ఇతర వివరాలు టెండర్ ఫారం నందు పొందుపరచడమైనదని, వీటిని డీడీలుగా జాతీయ బ్యాంకులలో తీయవలెనని, ఈ టెండర్లను రద్దు చేయుటకు, రీ షెడ్యూల్ చేయుటకు జిల్లా కలెక్టర్‌కు పూర్తి హక్కులు కలవని తెలిపారు. ఈ టెండర్‌లో పాల్గొన్న వారు మూడేళ్ల నుంచి జీఎస్టీ, టీఐఎన్ నెంబర్లు, అయితే క్లియరెన్స్ కలిగి ఉండవలెనని ఆయన తెలిపారు.

చదువుకొని గొప్ప స్థాయికి చేరాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ - తిమ్మాజిపేట

విద్యార్థులు మంచిగా చదువుకొని తమ గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకోవచ్చి గొప్ప స్థాయికి రావాలని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నేరలపల్లి, పోతిరెడ్డిపల్లి, కొడుపర్తి గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. నేరెళ్లపల్లి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రూ.53 లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించరు. విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. అలాగే కూచుకుళ్ల ఫౌండేషన్ తరుపున ప్రతి క్లాసులో బోర్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ, పార్టీ మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, దానం బాలరాజు, రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వివేక్ రెడ్డి, నాగసాయి, ముబారక్, దామోదర్ రెడ్డి తదితరులు వున్నారు.

కొనసాగుతున్న డిజిటల్ క్రాప్ సర్వే

బిజినేపల్లి : డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా బోయపూర్ గ్రామంలో క్రాప్ డిజిటల్ సర్వే కొనసాగుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ శివారులో రైతుల పొలాల్లో వేసిన పంటలను గుర్తింపునకు ఏఈఓ కే.శారదా శుక్రవారం డిజిటల్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతుల పొలాలకు వెళ్లి అక్కడ వేసిన పంటలను ఫోటో తీసి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ప్రతి సర్వే నెంబర్, ప్రతి సర్వే సబ్ డివిజన్ నెంబర్ తిరిగి రైతు యాసంగిలో పండించిన ప్రతి పంటని ఫోటో తీసి ఆ పంట వివరాలని యాప్‌లో అప్‌లోడ్ చేసి డిజిటల్ క్రాప్ సర్వే చేయడం జరుగుతుంది. దీని వలన రైతులు వారు పండించిన పంటలని ప్రభు త్వానికి అమ్మడానికి వీలుగా ఉంటుంది. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలకు ఈ సర్వే ఉపయోగపడుతుందని వివరించారు.



ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు : సీఐ



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

మండలంలోని దుందుభి వాగు పరిసర గ్రామాలలో ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్థానిక సీఐ నాగార్జున హెచ్చరించారు. మండలంలోని ఎల్లికట్ట, రఘుపతి పేట గ్రామాల సమీపంలో ఉన్న దుందుభి వాగును స్థానిక ఎస్సై మాధవరెడ్డితో కలిసి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక తరలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన చోట నుంచే ఇసుక తరలించాలని నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠినంగా శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే పలువురికి ఈ విషయంపై అవగాహన కల్పించామన్నారు. ఆయన వెంట స్థానిక పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కూతురు ఆచూకీ కోసం పోలీసులను ఆశ్రయించిన తండ్రి



నవతెలంగాణ-నవాబ్‌పేట

మండల పరిధిలోని కారుకొండ గ్రామానికి చెందిన యువతి ఆల్ల సుస్మిత(20) శుక్రవారం తెల్లవారుజామున నుంచి కనబడటం లేదని తండ్రి ఆల్ల కృష్ణ రెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఉదయం 4గంటల సమయంలో చెప్పకుండా బయటికి వెళ్లిపోయిందని ఎక్కడ వెతికిన ఆచూకీ లభ్యం కాలేదని తన కూతురును ఆచూకీ కోసం వెతికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శనివారం | ఫిబ్రవరి 15, 2025 | www.navatelangana.com

బాధితులకు కొత్తగా ఇండ్లు నిర్మించి ఇవ్వాలి


- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్థం పర్వతాలు
- నాలుగో రోజుకు చేరిన నిరాహార దీక్షలు



నవతెలంగాణ- వంగూరు

వంగూరు మండలం చారకొండ కేంద్రంలో జాతీయ రహదారి 167 రోడ్డుకు అడ్డంగా ఉన్న ఇండ్లను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అక్రమంగా 29ఇండ్లను జేసీబీలతో నేలమట్టం చేయడంతో పేదలంతా దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, బాధితులకు వెంటనే నూతన ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్థం పర్వతాలు డిమాండ్ చేశారు. చారకొండ మండల కేంద్రంలో బైపాస్ రోడ్డు బాధితుల నిరాహార దీక్షలు నాలుగవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి బైపాస్ బాధితులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపియకుండా హఠాత్తుగా వచ్చి అధికారులు, పోలీసులు భారీగా మోహరించి వారి ఇండ్లను నేలమట్టం చేశారన్నారు. కనీసం తమ ఇంట్లో ఉన్న సామాన్లను తీసుకోవడానికి సమయం ఇవ్వండని అడిగినా ఇవ్వకుండా దౌర్జన్యంగా, నిర్ధాక్షణంగా కూల్చివేశారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన నష్టపరిహారం బాధితులకు ఏమాత్రం సరిపోదని వారికి ఇచ్చిన పరిహారం కనీసం 100 గజాల జాగా కూడా రాని దుర్మార్గమైన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం బాధితులకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని నిర్వాసితులకు రూ.50 లక్షలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజా భవన్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు, సీపీఐ(ఎం)ఏరియా కార్యదర్శి బి.బాలస్వామి, సీపీఐ కల్వకుర్తి తాలూకా ఇంచార్జ్ డాక్టర్ శ్రీను, బాధితులు కిరణ్, అనిల్, విజయ, అలివేలు శిరీష, అశోక్ రెడ్డి, చిట్టమ్మ, లాలమ్మ గుండె బాలనారి, వెంకటమ్మ సుమతమ్మ, కవిత, నూనె విష్ణు, సైదమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-తెలకపల్లి

మండల పరిధిలోని గౌరారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే చక్కటి వేషాధారణతో ఉపాధ్యాయులై తమ తోటి విద్యార్థులకు బోధనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అభినందన సభకు సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి ఉపాధ్యాయులు ఒక్కరోజు పాఠశాల పరిపాలన, పాఠ్యాంశాల బోధన చాలా చక్కగా చేశారన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఉత్తమంగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. విద్యార్థి జిల్లా కలెక్టర్‌గా ఎం.నిత్య, డీఈవోగా జి.మాధవి, ఎంఈఓగా సి.వీరేష్, విద్యార్థి ప్రధానోపాధ్యాయులుగా గోరటి సంకీర్తన, విద్యార్థి ఉపాధ్యాయులు బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వేశ్వర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు టి.శ్రీనివాసులు, జి.సత్యనారాయణ, ఎం.జగదీష్, రాజశ్రీ, శివలీల, అలివేల, విద్యార్థి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయిలో తెలుగు ప్రతిభా పాటవ పరీక్ష




నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి తెలుగు ప్రతిభాపాటవ పరీక్ష నిర్వహించరు. ఈ తెలుగు ప్రతిభ పాటవ పరీక్షకు మండలంలోని ఆవంచ, పోతిరెడ్డిపల్లి మారేపల్లి, కేజీబీవీ, తిమ్మాజిపేట ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శాంసంగ్, తెలుగు ఉపాధ్యాయులు పరంధాములు, బాలయ్య ప్రసన్న కుమారి, నటరాజ్, ప్రశాంత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ విషయంలో..
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి మారాలి

- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి



నవతెలంగాణ-పెంట్లవెల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతూ మాలల జనాభాను తక్కువ చేసి చూపిస్తూ మాలలను అనగదొక్కేందుకు సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రంలో చేపట్టిన బంద్ విజయవంతంగా సాగింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల మధ్య వైషమ్యాలు సృష్టించి ఇంకెన్ని రోజులు రాజకీయ లబ్ధి పొందుతారని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు ఎర్ర శీను ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణపై పునరాలోచించి వర్గీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల కన్వీనర్ ఎర్ర శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు తలారి హనుమంతు, మాజీ సర్పంచ్ తిరుపాటి నాగరాజు, మండల కో-కన్వీనర్ మూలే కుమార్, మూలే వెంకటేష్, మూలే రామకృష్ణ, కేశవ్ మోహన్, సుధాకర్, వెంకటయ్య, వెంకటస్వామి, బాలపీరు, అవుట కుమార్, నీరడిరాజు, కృష్ణ, భాను, రవి, రామాంజనేయులు, పాలెం కేశవులు, చెన్ను, వడ్డేమాన్ రాజు, మూల బాబు, నేరడి కురుమూర్తి, మూలే శివ, ప్రకాష్ తదితులు పాల్గొన్నారు.

అధిక దిగుబడినిచ్చే రకాలను ఎంచుకోవాలి

- ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.సుజాత



నవతెలంగాణ-బిజినేపల్లి

మొక్కజొన్న పంట సాగు చేసే రైతన్నలు అధిక దిగుబడిని ఇచ్చే రకాలను ఎంచుకోవాలని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.సుజాత అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పాలెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఖానాపూర్ గ్రామంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. శాస్త్రవేత్త ఎం.సుజాత మాట్లాడుతూ రైతన్నలు శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించి సరైన సమయంలో యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే అధిక లాభాలు పొందుతారన్నారు. ప్రతిరైతు పంట మేలైన యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు. కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న పంట మంచి దిగుబడి పెంచుకునే అవకాశం ఉన్న పంట. మొక్కజొన్న పంటలో ఎరువుల యాజమాన్యం చాలా ముఖ్యమైనదన్నారు. పంట మార్పిడి పద్ధతులను పాటించాలని అప్పుడే రైతన్న దిగుబడిని పొందే అవకాశం ఉందన్నారు. మొక్కజొన్న పరిశోధన శాస్త్రవేత్తలు డాక్టర్ మల్లయ్య, డాక్టర్ వాణిశ్రీ తెగుళ్ళ పురుగులు, యాజమాన్యం, పంట దిగుబడి పెంచుకునే అంశాలపై తెలిపారు. కార్యక్రమంలో మొక్కజొన్న పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ సమంతా, పరమేశ్వరి, కెవికె శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



నవతెలంగాణ- తెలకపల్లి

గ్రామాల అభివృద్ధి స్వచ్ఛతకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన రూ.15లక్షలతో 300 మీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం పనులకు వారు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల ఎదుగుదలకు నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియం చేసుకొని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ జడ్పీటీసీ సుమిత్ర, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ వైసీపీ నరేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, గౌరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సూర్య బాలగౌడు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పీఎం శ్రీ నిధుల సద్వినియోగంతో..
పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పీఎం శ్రీ నిధుల సద్వినియోగంతో పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పీఎం శ్రీ పథకం కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనుల ప్రారంభానికి విడుదలైన మొదటి విడత నిధులపై జిల్లాల కలెక్టర్లతో హైదరాబాదు నుంచి రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితా రానా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నాగర్‌కర్నూల్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హాజరైన కలెక్టర్ బాదావత్ సంతోష్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం కింద అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మొదటి విడత నిధులను త్వరగా వినియోగించి, ఎంపికైన పాఠశాలల్లో వారం రోజుల వ్యవధిలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవసరమైన మౌలిక వసతులు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, లైబ్రరీలు, ల్యాబ్‌లు, క్రీడా సౌకర్యాలు, తాగునీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. వీడి యో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల అభివృద్ధికి పీఎం శ్రీ నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పీఎం శ్రీ పథకానికి ఎంపికైన 27 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, గార్డెనింగ్, విద్యుత్ శక్తి సౌకర్యం, లైబ్రరీ, పరిసరాల పరిశుభ్రత, అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరిత గతిన పూర్తి చేయాలని, వీటి అభివృద్ధికి మొత్తం రూ.3.89 కోట్లు విడుదల అయ్యాయని, ఈ నిధులను పూర్తిగా వినియోగించి, పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులను అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. పీఎం శ్రీ పథకం ద్వారా స్మార్ట్ క్లాస్‌లు, ల్యాబ్‌లు, గ్రీన్ ఎనర్జీ ఆధారిత విద్యుత్ సరఫరా, పరిశుభ్రత, మంచినీటి వసతులు తదితర అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎంపికైన 27 పాఠశాలల్లో అభివృద్ధి పనులను ప్రారంభించి నిధులను వెంటనే ఖర్చు చేసేలా చర్యలు చేపట్టాలని డీఈఓ రమేష్ కుమార్‌ను కలెక్టర్ ఆదేశించారు. రెండో విడత నిధులకు సంబంధించిన వివరాలను ఏప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో సమర్పించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో మొదటి విడతలో 27 పాఠశాలలు ఎంపిక కాబడిన వాటి అభివృద్ధి పనుల వివరాలను ఎప్పటికప్పుడు సమర్పించాలని, పీఎం శ్రీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల ఆలస్యం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్, సమగ్ర శిక్ష అభియాన్ గణాంక అధికారి మధుసూదన్ రెడ్డి, సమగ్ర శిక్ష ప్లానింగ్ కో-ఆర్డినేటర్ నూరుద్దీన్ పాల్గొన్నారు.

ఉద్యాన పంటల పై రైతులకు అవగాహన సదస్సు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం కుడికిల్ల గ్రామ రైతు వేదికలో ఉద్యాన పంటలపై ముఖ్యంగా మామిడి పూత, పిందె దశలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల పైన రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం గ్రామంలో గల మామిడి తోట క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. ఇందులో ముఖ్యంగా మామిడి తోటల్లో పూత దశలో తామర ఉధృతి బాగా గమనించడం జరిగింది. వీటి నివారణకు ఫిప్రోనిల్ 80 శాతం ఏ0.3 గ్రాములు, తియో మెథక్సమ్ ఏ0.3 గ్రాములు, ఇమిడా క్లోప్రేడ్ 3 మిల్లీలీటర్ పదిరోజుల వ్యవధిలో మార్చి మార్చి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. అంతేకాకుండా కాయలను ఈ తామర పురుగులు గోకి తినడం జరుగుతుంది. మామిడి కవర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ మామిడి కవర్లను ఉద్యాన శాఖ ద్వారా 50శాతం సబ్సిడీపై రైతులకు అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పూత నుంచి పిందె ఏర్పడిన తర్వాత పసుపు రంగులోకి మారి రాలిపోవడం జరుగుతుందన్నారు. ఇది ముఖ్యంగా వాతావరణంలోని మార్పుల ద్వారా, సూక్ష్మ పోషకాల లోపం ద్వారా, హార్మోన్‌ల అసమానతుల్యత ద్వారా జరుగుతుందని, వీటి నివారణకు కాయ జీడిగింజ గాని, బఠానీ గింజ సైజులో ఉన్నప్పుడు 10 సంవత్సరాల చెట్టుకు 700 గ్రా. పొటాష్, 600 గ్రా. యూరియా, 400 గ్రా. ప్రతి చెట్టుకు అందించి నీటిని ఇవ్వాలన్నారు. అంతేకాకుండా పైపాటుగా 13.0.45ఏ5గ్రాం ఫార్ములా-4ఏ5గ్రాంప్లాను ఫక్స్ ఏ0.25 ఎంఎల్ ఒక లీడర్ నీటి కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు. అదేవిధంగా మామిడి కాయ నిమ్మకాయ సైజులో ఉన్నప్పటినుంచి పండు ఈగ బుట్టలను ఒక ఎకరానికి పది చొప్పున అమర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.వి.కే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఆది శంకర్, కొల్లాపూర్ డివిజన్ హార్టికల్చర్ ఆఫీసర్ ఎం.లక్ష్మణ్, ఆయిల్ ఫామ్ ఏరియా మేనేజర్ వి.రాకేష్, కోరమండల్ మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, శివ ఆయిల్‌పామ్ క్లస్టర్ ఆఫీసర్స్ చంద్రశేఖర్, రాము గోవర్ధన్, మామిడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

అప్పుడే పుట్టిన దూడలకు ముర్రుపాలే శ్రేయస్కరం

- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవీ.రమేష్



నవతెలంగాణ-అచ్చంపేట

అప్పుడే పుట్టిన దూడలకు ముర్రుపాలు తాగించాలని అప్పుడే పుట్టిన దూడలకు ముర్రుపాలే శ్రేయస్కరమని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవీ.రమేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఐనోల్ గ్రామంలో మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. కృత్రిమ గర్భధారణ ద్వారా పశువులకు జన్మించిన మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ శిబిరంలో 43 ముర్రా జాతి, 9 ఒంగోలు జాతి దూడలను ప్రదర్శించారు. రైతులను ఉద్దేశించి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఇంటిలో పుట్టిన దూడలను శాస్త్రీయ పద్ధతిలో పోషించినట్లైతే అవి ఆరోగ్యంగా పెరిగి పెద్దవై మంచి పాడి పశువులగా వృద్ధిచెందుతాయన్నారు. దూడల పుట్టిన వెంటనే ముక్కు రంధ్రాలను శుభ్రం చేయాలన్నారు. బొడ్డు కత్తిరించి టించర్ అయోడిన్ అద్దాలి, పుట్టిన ఒక గంట లోపు ముర్రుపాలు తగినంతగా తాపించాలని, పుట్టిన 10వ రోజు మొదటిసారి నట్టల మందు తాగించాలని రైతులకు సూచించారు. తదుపరి ప్రతి 21 రోజులకు ఒక్కసారి 3 నెలల వరకు తాపించాలన్నారు. దూడకు ప్రతిరోజూ దాని శరీర బరువును బట్టి ఉదయం, సాయింత్రం పాలు తాగించాలని, దూడలకు 4 నెలల వయస్సులో గాలికుంటు వ్యాధి, తదుపరి గొంతు వాపు, జబ్బవాపు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. ఈ శిబిరంలో 60 దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. ఈ కార్యక్రమంలో ఐనోల్ పశువైద్య అధికారి డాక్టర్ సుష్మ, సిబ్బంది కుమార్, రైతులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను గుర్తించడమే 'అపోలో ఫౌండేషన్' లక్ష్యం

- అపోలో ఫౌండేషన్ మేనేజర్, ఆర్గనైజర్ జావిద్



నవతెలంగాణ-ఉప్పునుంతల

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలతోనే యువతలో ఐక్యమత్యత పెంపొందుతుందని, క్రీడల ద్వారానే శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం పెంపొందించడంతో పాటు ఏకాగ్రత పెరుగుతుందని క్రీడల్లో క్రీడాకారులను వెలికి తీసి గుర్తించే విధంగా అపోలో ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని అపోలో ఫౌండేషన్ మేనేజర్, ఆర్గనైజర్ జావిద్ అన్నారు. శుక్రవారం అమ్రాబాద్ మండలం పరిధిలోని మున్ననూర్ గ్రామంలో నిర్వహించిన అపోలో ఫౌండేషన్ కమ్యూనిటీ రూరల్ స్పోర్ట్స్ సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్‌లో(రాయిచెడు వర్సెస్ రంగాపూర్) ఇరు జట్లు తలపడగా రాయిచెడు జట్టు గెలుపొంది మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మధు దక్కించుకున్నారు. ఈ టోర్నమెంట్‌కి ముందుగా అతిథులుగా జావిద్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని అపోలో ఫౌండేషన్ సమకూర్చిన ఉచిత క్రీడా టీ షర్ట్‌లను పంపిణీ చేశారు. జావిద్ మాట్లాడుతూ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాలలో ఉండే క్రీడాకారులను క్రీడలలో నైపుణ్యాలను గుర్తించడమే అపోలో ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ సీజన్ 3లో క్రికెట్‌లో పాల్గొనడానికి 56 జట్లు నమోదు చేసుకున్నారని ప్రతిరోజు నాలుగు మ్యాచ్లను ఆడించేలా కృషి చేస్తున్నామన్నారు. అపోలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓడిన జట్టుకు ఒక బ్యాటు, మూడు వికెట్లు, గెలుపొందిన జట్టుకు ఉచితంగా టీషర్టు, టోపీలు అందిస్తూ ప్రతి జట్టుకు గ్లూకోస్ డి, తాగునీరు, క్రీడాకారులకు గాయాలయితే ఫస్ట్ ఎయిడ్ కిట్టు అందుబాటులో ఉంచి క్రీడాకారులకు ఎలాంటి లోటుపాతులు లేకుండా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. ఆయనతో పాటు టీం సభ్యులు ఓం ప్రకాష్, రవి, అనూప్ కుమార్, కామెంట్రియన్ ఎండి.మాజీద్, క్రీడ అభిమానులు, గ్రామాల ప్రజలు పాల్గొని క్రీడలను తిలకించారు.

ఆకస్మికంగా పాఠశాల తనిఖీ



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని గుడ్లనర్వ గ్రామంలో పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మండల అభివృద్ధి అధికారి జి.కథలప్ప ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బోధన నైపుణ్యత గురించి విద్యార్థుల సామాజిక శక్తి గురించి తెలియజేస్తూ వారికి బోధనను ఆటపాటలతో వివరిస్తే విద్యార్థులకు తొందరగా గుర్తుండే విధంగా ఉంటుందని ఆయన తెలియజేశారు.

అదే సందర్భంలో పాలెం ఖానా పూర్, గుడ్లనర్వ ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్ గురించి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్లనర్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, సుధారాణి, హైమావతి, రాధా, రాణి, ఆనంద్, రంజిత్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

'మీ సేవల జిల్లా అధికారికి రిపోర్టు అందజేస్తాం'

ఉప్పునుంతల : 'తీసుకున్నది ఒకరు నడిపేది ఇంకొకరు' అనే కథనాన్ని శుక్రవారం నవతెలంగాణ పత్రికలో ప్రచురించగా ఈ కథనానికి మండల తహసీల్దార్ ప్రమీల నవతెలంగాణతో మాట్లాడారు. మీసేవను సందర్శించడానికి వెళ్ళాం.. మీసేవ సెంటర్ క్లోజ్ చేసి ఉన్నందున తిరిగి వచ్చాం. ఒక దగ్గర అలాట్‌మెంట్ ఉండి ఇంకో దగ్గర నిర్వహిస్తూ ప్రైవేటు వ్యక్తులు సేవలు కొనసాగిస్తే చర్యలు ఉంటాయి. నివేదిక రిపోర్టు ఆధారంగా జిల్లా కార్యాలయం మీ సేవల సంబంధిత శాఖ అధికారులకు మీసేవ తీరు పట్ల మరుసటి రోజు జిల్లా కార్యాలయం సమన్వయం చేసుకొని జిల్లాకు రిపోర్ట్ అందజేస్తామని తెలిపారు. రెవెన్యూ పరిధిలో ప్రతి సమస్యకు పత్రికకు తన స్పందన ఉంటుందని, రిపోర్ట్ అందజేసిన తర్వాత పత్రికకు పూర్తి సమాచారం ఇస్తానని ఆమె తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి.!

బిజినపల్లి : అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన సంఘటన ఖానాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామస్తుల వివరాల మేరకు తలారి చెన్నమ్మ(50), సుల్తాన్ భార్యాభర్తలు. పంట పొలంలో వేసిన మొక్కజొన్న పంటకు సాగునీరు పెట్టేందుకు వెళ్లిన సుల్తాన్ ఇంటికి రాగానే అపస్మారక స్థితిలో ఉన్న చెన్నమ్మను చూసి ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు. చికిత్స పొందుతూ మృతి చెందిన చెన్నమ్మ ఒంటిపై గాయాలు ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పేదలకు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పదేళ్ల క్రితం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పేదలకు పంచకుండా వదిలేయడం వల్ల లక్షల కోట్లు పెట్టి నిర్మించిన ఇండ్లు శిధిలావస్థకు చేరుకున్నాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కేవలం దిష్టిబొమ్మ లాగా తయారయ్యాయని, పేరుకు మాత్రం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళని చెప్పుకోవడం తప్పితే వాటి వల్ల ఏమీ ఉపయోగం లేదన్నారు. అంతేకాకుండా కోట్ల రూపాయలు పెట్టి నిర్మించిన ఇల్లు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయన్నారు. జిల్లా కేంద్రంలోని పేదల ఇండ్లు లేక దాదాపు 5వేల మంది కిరాయి ఇళ్లలో నివసిస్తున్నారని, గతంలో సీపీఐ(ఎం) నిర్వహించిన సర్వేలో బయటపడిందని ఈ సమాచారాన్ని అధికారులకు ఇచ్చిన పేదలకు ఇండ్లు పంచాలని ఎన్నిసార్లు వినతులు కార్యక్రమాలు చేసిన అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆమె విమర్శించారు. నూతన ప్రజా ప్రభుత్వం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 12 మాసాలు అవుతున్న కనీసం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వైపు కూడా కన్నెత్తి చూడలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిందనే సాకుతో నియోజకవర్గ ఎమ్మెల్యే ఏమాత్రం పట్టించుకోకుండా వాటి పట్ల ఏమాత్రం దృష్టి పెట్టకుండా గాలికి వదిలేసారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో సర్వేలు నిర్వహించి పేదలకు ఇండ్లు కట్టిస్తామని చెబుతున్న ప్రభుత్వం ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను బాగు చేసి ఇస్తే ఎంతోమంది పేదలకు ఉపయోగపడతాయని, ప్రజాధనం వృధా కాదని పేదలకు సౌకర్యవంతంగా ఉంటుందని ఆమె అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రద్ధ తీసుకొని పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న డబ్బులు బెడ్‌రూమ్ ఇళ్లను మరమ్మతులు చేసి పేదలకు పంచడానికి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. మరి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే శ్రద్ధ తీసుకొని పట్టణంలో అద్వాన స్థితిలో పెచ్చులూడిపోతున్న అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు ఇవ్వాలని, లేదంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య గుంపల్లి అశోక్, మాజీ ఎంపీటీసీ ఏ.యాదయ్య, నాయకులు కేతేపల్లి సత్యనారాయణ, వెంకటేష్, కురుమయ్య మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు స్థానిక ఏఈ శ్రీనివాస్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 132/33కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. వెల్దండ మండలంలోని రాచూర్, బొల్లంపల్లి, వంగూరు మండలంలోని పోల్కంపల్లి, జాజాల, కల్వకుర్తి మండలంలోని తర్నికల్, ఊరుకొండ మండలంలోని జకినాలపల్లి 33/11కెవి సబ్ స్టేషన్‌లతోపాటు హల్దీరాం, షైనింగ్ సన్, సూర్యలత స్పిన్నింగ్ మిల్, సూర్య లక్ష్మి స్పిన్నింగ్ మిల్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని విద్యుత్ వినియోగదారులు సమస్త సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

స్వేరోస్ జిల్లా నాయకులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలి

- స్వేరోస్ జిల్లా కార్యదర్శి మిద్దె ధర్మరాజు



నవతెలంగాణ-తెలకపల్లి

ప్రజల పక్షాన, విద్యార్థుల తరపున న్యాయ పోరాటం చేస్తున్న స్వేరోస్ నాయకులపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులు నమోదు చేస్తుందని స్వేరోస్ జిల్లా కార్యదర్శి మిద్దె ధర్మరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం మహాత్మ జ్యోతిబాఫూలే గురుకుల విద్యార్థుల కోసం వసతులు కల్పించమని అడిగినంత మాత్రాన స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివ శంకర్‌పై కేసు నమోదు చేయడం సరైన పద్ధతి కాదని ధ్వజమెత్తారు, వెంటనే స్వేరోస్ నాయకులపై నమోదైన కేసులను తొలగించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా సంపత్ కుమార్, వినోద్, శివ తదితరులు పాల్గొన్నారు.

సమీపిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు

- ఎన్నికల కోసం నాయకుల సన్నద్ధం
- ఆర్థికంగా ఉన్న వారే ముందుకు..?



నవ తెలంగాణ - ఊట్కూర్

స్థానిక ఎన్నికలు సమీపిస్తున్నయి ఎన్నికల కోసం అధికారులు ఏర్పాట్లు చేయటంలో బిజీబిజీగా ఉన్నారు. స్థానిక ఎన్నికల్లో గ్రామస్థాయిలో పాలనకు ప్రజలే తమకు మంచిగా ఉన్న వారిని ప్రతినిధులను ఎన్ను కుంటారు. ఈ క్రమంలో స్థానిక సంస్థ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలోని 23 గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో నామమాత్రంగా సందడి కనిపిస్తోంది. ఎన్నికల పేర్లు చెప్తేనే గతంలో కో లహాలంగా ఉండేవి. ఎవరిని ఎన్నుకోవాలి.. ఎవరైతే తమ గ్రామాన్ని అభివృద్ధి చేస్తారు.. తదితర అంశాలపై ముందుగానే ప్రజలు సమావేశ జరుపుకొని చర్చించేవారు. గతంలో ప్రజాప్రతినిధులుగా పనిచేసిన పాత వారే మళ్లీ ప్రజాప్రతినిధులుగా ఎన్నికలు నిలబడాలన్న ఆలోచనలు ఎక్కువ శాతం మండలంలో ఉన్నారని తెలుస్తుంది వీటికి కారణం యువత ఎన్నికల్లో నిలబడడానికి ఆసక్తి చూపకపోవటమే అని చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఎన్నికలలో కుల వ్యవస్థ డబ్బు తీరపై రావటమే ఆర్థికంగా ఉన్నవారు ఓటర్లను మభ్యపెట్టి తమ వైపు తిప్పుకోవటం అలవాటుగా మారిపోయిందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. డబ్బు ఉంటే చాలు ఎన్నికల్లో ఎలాగైనా నిలబడి గెలవాలని ఆలోచనలతో ముందుకు వెళుతున్నట్లు వినిపిస్తుంది పార్టీల నాయకులు కూడా పేరుతో పాటు డబ్బులు ఉంటే చాలు వారిని స్థానిక ఎన్నికల్లో నిలబెట్టుకొని గెలిపించుకోవాలని ఆలోచనలతో ముందుకు వెళుతున్నట్లు చర్చ జరుగుతుంది మండలంలో ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న వారిని ఓటర్లు పూర్తిస్థాయిలో గుర్తించడం లేదని విమర్శలు లేకపోలేదు. ప్రజాసేవ అర్హతలను పక్కనపెట్టి కేవలం ఆర్థికంగా ఉన్నవారివైతే ముగ్గు చూపే అవకాశం లేకపోలేదని చర్చ జరుగుతుంది. ఒక్కసారి గ్రామాలలో తమ కులానికి చెందిన వాడే గెలవాలని భావన ప్రస్తుతం అందరిలోనే కనిపిస్తుంది ఆర్థికంగా లేకపోవడంతో ఎన్నికల పోటీలో చేయడానికి మండలంలో విద్యావంతులు యువత వెనుక అడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది విద్యావంతులు యువత రాజకీయాల్లోకి వస్తేనే కొంతమేరకైనా మార్పు సాధ్యమవుతుందని ప్రజలు అభిప్రాయం చేస్తున్నారు.

గెలుపొందడానికి ప్రయత్నాలు..

గ్రామాలలో స్థానిక సంస్థ ఎన్నికల అలజడి అక్కడక్కడ కనిపిస్తున్న పోటీ చేసేందుకు సిద్ధపడుతున్న పలువురు తమతమ ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. రిజర్వేషన్లపై ఉద్ఘటనకోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికీ గ్రామాలను చుట్టేస్తున్నారు. ప్రజల మంచి చెడులకు హాజరవుతూ తాము ప్రజలలో ఉంటున్నామని పోటీలో ఉన్నట్లు సంకేతాలు ఇచ్చే ప్రయత్నం కొందరు చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నాం. అత్యధిక స్థానాలు గెలిచి అవకాశం ఉందని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. ఎలాగైనా భారీలో నిలిచి ఎక్కువ శాతం గెలిచేందుకు ప్రణా ళికలు రచిస్తున్నట్లు ప్రజలు భావిస్తున్నారు. మరో పక్క ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత తమకు కలిసి వస్తుందని బీఆర్ఎస్ నాయకులు భావిస్తూ పోటీలో నిలిచేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది.

ఎన్నికలకు సిద్ధం..

పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం ఇచ్చినట్లు సమాచారం . స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా నిర్వహించడానికి అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. గ్రామాలలో ఓటర్లు నమోదు వార్డ్‌ల వారీగా ఓటరు లిస్టు ప్రచురించి మార్పు చేర్పులకు అవకాశం ఎన్నికల కమిషన్ కల్పిం చింది. అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభ్యంతరాలు ఉంటే తెలుపాలని అధికారులు, రాజకీయ పక్ష నాయకులకు సూచిస్తున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత.. కేసు నమోదు



నవ తెలంగాణ - ఊట్కూర్

అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే చర్యలు తప్పవని డీ టీ కాళ్ళప్ప అన్నారు. విశ్వసనీయత సమాచారం మేరకు మండల పరిధిలోని సమస్తాపూర్ గ్రామానికి చెందిన ఎస్.వినిత్ అనే వ్యక్తి మండలంలోని గ్రామాల్లో ఉన్నా రేషన్ కార్డు దారుల నుంచి1 కిలో రూ10.00 పది రూపాయల చొప్పున పి డీఎస్ బియ్యంను కొనుగోలు చేసి అక్రమంగా ఓమ్ని(నాల్గు చక్రాల) వాహనంలో పెట్టుకుని తరలిస్తుండగా సమస్త పూర్ గ్రామం దగ్గర పట్టుకొని అందులో ఉన్నా మొత్తం(16)ప్లాస్టిక్ సంచులను పరిశీలించి వ్యక్తీ పైన వాహనం పైన 6 ఎ కేసు నమోదు చేయించి సంబందించిన పీడీఎస్ బియ్యంను చౌకదర దుకాణం నెంబర్:4607005 లో మొత్తం: 6:48 క్వింటాలు పై అధికారుల నుంచి ఆదేశాలు వచ్చే వరకు భద్రపర్చడం జరిగిందన్నారు

రేషన్ బియ్యం సద్వినియోగం చేసుకోవాలి..

ప్రభుత్వం చౌక ధార దుకాణాల ద్వారా ప్రతినెల లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంను ప్రజలు అన్నం (ఆహారం)చేసుకోవడానికి ఉపయోగించుకోవాలని డి టి కాలప్ప శుక్రవారం నవ తెలంగాణకు మాట్లాడుతూ తెలిపారు చౌక ధారా దుకాణాల నుండి నాణ్యత గల బియ్యం పరఫరా అవుతున్నాయని వాటిలో ప్రోటీన్స్ ఎక్కువగా ఉన్నాయన్నారు రేషన్ దుకాణాల నుండి పొందుతున్న రేషన్ బియ్యాన్ని ప్రతి ఒక్కరూ వండించుకోవాలని సూచించారు

పాఠశాలకు మొక్కల అందజేత



నవ తెలంగాణ - ఊట్కూర్

కీర్తి శేషులు మడుగు కార్తీక్ జ్ఞాపకార్థంగా వారి తండ్రి మడుగు కాశినాథ్ మండల పరిధిలోని వల్లంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల కు శుక్రవారం దాదాపు 20 మొక్కలను బహుకరించి విద్యార్థులచే మొక్కలు నాటించి, విద్యార్థులకు స్నాక్స్ అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుజాత ఉపాధ్యాయ బృందం శశిధర్ రెడ్డి సత్యపాల్ ఇందిరా దేవి అంగన్వాడి టీచర్లు మడుగు నరసింహ గ్రామస్తులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి



నారాయణపేట : జిల్లా కేంద్రంలోని సావర్కర్ చౌరస్తాలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని, కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిమ్స్ ఉండరాదని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సి డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ లో వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుపరాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించు కోరాదని, రోడ్డు భద్రతా నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.

ప్రభుత్వ కార్యక్రమాలను..
ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట



జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల డైరీని కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ బెన్ శాలం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులను అభినందించారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి, విజయవంతం చేసినందుకు వారిని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. శాఖ పరంగా ఏ విధమైన సహకారాన్ని అయిన అందించడానికి ఎల్లపుడు అందుబాటులో ఉంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ నగేష్, హైమవతి, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అద్దెభవనాల్లో.. ఆరోగ్య ఉపకేంద్రాలు

- సొంత భవనాలు కరువు
- అద్దెభవనాల్లో కొనసాగిస్తున్న వైనం
- భారంగా మారిన అద్దె.. ?
- సొంత భవనాలకు మోక్షమెప్పుడో..?



నవ తెలంగాణ - ఊట్కూర్

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఆరోగ్య ఉప కేంద్రాలను (సబ్ సెంటర్‌లు) ఏర్పాటు చేసింది. ఆరోగ్య ఉపకేంద్రాలు మాత్రం సమస్యల వలయంలో చిక్కుకున్నాయి. ఏళ్ల తరబడి సమస్యలతో కుట్టుమిడితో కొనసాగుతున్నాయి. ఏండ్ల వుతున్న సొంత భవ నాలకు నోచుకోవటం లేదు ప్రభుత్వాలు మాత్రం వైద్య శాఖ కోసం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసి వైద్యాన్ని అందిస్తున్నామని ఎలాంటి లోటుబాటు లేకుండా చూస్తున్నామని చెప్తున్నా వాస్త వంగా మాత్రం ఆరోగ్య ఉప కేంద్రాలకు మాత్రం సొంతభవనాలు లేకపోవడంతో రేకుల షెడ్ల శిథిలావస్థలో ఉన్న భవనాల్లో కొనసాగుతున్నాయి. ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు మారుతున్న ఆరోగ్య ఉప కేంద్రాలు మాత్రం రేకుల షెడ్డులో శిథిలావస్థకు చేరిన భవనంలో కొనసాగుతున్నాయి. దాదాపు పది సంవత్సరాల అవుతున్న సొంత భవనాలకు మోక్షం లేదని మండల ప్రజలు విమర్శి స్తున్నారు. వివరాలకు వెళితే మండల కేంద్రమైన ఊట్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఊట్కూర్‌లో ఏ .బీ ఆరోగ్య ఉప కేంద్రాలు (సబ్ సెంటర్) ఉన్నాయి. గ్రామంలో ప్రజలు, గర్భిణీలు చిన్నపిల్లలు ప్రతి నెల టీకాలు ప్రాథమిక వైద్యం చేయించుకుంటారు కానీ వీడికి సొంత భవనాలు లేకపోవడంతో వైద్యంకు వచ్చిన గర్భిణీలు, చిన్నారులు తీసుకొచ్చిన తల్లులు వైద్య శాఖ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి నెలకొన్నదని స్థానికులు పేర్కొంటున్నారు. మండల కేంద్రంలో ఈ పరిస్థితి ఉండడంతో ప్రజలు ముక్కున వేలు వేసుకునే పరిస్థితి ఏర్పడిందని ప్రజలు చర్చించు కుంటున్నారు.

రేకుల షెడ్డులో ఆరోగ్య ఉపకేంద్రం..

ఉట్కూర్‌లో ఏ. బీ రెండు వైద్య ఉపకేంద్రాలు (సబ్ సెంటర్) ఉన్నాయి. వీటిలో వైద్య ఉపకేంద్రం అద్దె రేకుల షెడ్డులో గత మూడు నెలల నుంచి కొనసాగుతుంది. రేకుల షెడ్డులో ఉన్న వైద్యఉపకేంద్రం చిన్నగా ఉండడంతో వైద్యానికి వచ్చిన వారికి కూర్చోవాలన్నా సరిపోయే (విశాలం)స్థలం సరిపోకపోవడంతో ఇబ్బందికరంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మరోపక్క రేకుల షెడ్డు ఉండడంతో సరైన సౌకర్యాలు లేవని స్థానికులు ఆరోపి స్తున్నారు. కనీసం నీటి సౌకర్యం లేదు. మరోపక్క రేకుల షెడ్డులో కొనసాగుతున్న వైద్య ఉపకేంద్రంలో కరెంటు ఉన్న ఫ్యాన్స్ సౌకర్యం లేకపోవడంతో వేసవికాలం ఉండడంతో వేడిని తట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది. మరోపక్క రేకుల షెడ్డు చిన్నగా ఉండడంతో ఇబ్బందికరంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వైద్య ఉపకేంద్రం (సబ్ సెంటర్) గతంలో అద్దె భవనంలో కొనసాగించారు. ప్రస్తుతం అద్దె భవనాలు తక్కువ రేటుకు దొరకకపోవడంతో చేసేది ఏమీ లేక వైద్య శాఖ సిబ్బంది (ఏఎన్ఎం- 2) సొంతంగా రూ.800లు ప్రతినెల అద్దె కట్టుతూ కొనసా గిస్తున్నారు. కుర్చీలు, టేబుల్ సొంత నిధులతో సమ కూర్చడం జరిగిందని వైద్య సిబ్బంది పేర్కొంటున్నారు. ప్రతినెల అద్దె భవనంకు సొంతగా అద్దె డబ్బులు కట్టడంతో ఇబ్బం దికరంగా మారిందని చేసేదేమీ లేక సొంత డబ్బులతో అద్దె కట్టుకునే పరిస్థితి ఏర్పడిందని వైద్య సిబ్బంది చేరుకుంటున్నారు.

శిథిలావస్థ భవనంలో..

గతంలో ఊట్కూర్‌లోని పీహెచ్‌సీలో ఏ బీ అనే రెండు ఆరోగ్య ఉప కేంద్రాలు (సబ్ సెంటర్ లు) కొనసాగేవి. దాదాపు పది సంవత్సరాల క్రితం నుంచి పీ హెచ్ సీ నుంచి వేరే ప్రాంతంలో వైద్య ఉప కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించడంతో వైద్య ఉపకేంద్రం (సబ్ సెంటర్) (బీ) అద్దె భవనంలో కొనసాగుతుంది. వైద్య ఉపకేంద్రం కు కొంత భవనం లేకపోవడంతో నూతన గ్రామపంచాయతీ భవనం పక్కన ఉన్నపాత గ్రామ పంచాయతీ భవనంలో వైద్య ఉపకేంద్రం (ఏ) (సబ్ సెంటర్) కొనసాగుతుంది. భవనం పూర్తిగా శిథిలవస్థలో చేరుకోవడంతో ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని భవనంపై కప్పు పెచ్చులు పడిపోతున్నాయని వర్షాకాలంలో భవనం పూర్తిగా వర్షం నీళ్లతో కారి పోతుంది. దాదాపు ఆరు సంవత్సరాల నుంచి ఇదే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు పేర్కొంటున్నారు. భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉండడంతో భవనం వరండాలో గర్భిణీలకు చిన్నారులకు టీకలు వేసే అలాగే ఓ పీ పేషంట్లను చూసే కార్యక్రమం కొనసాగిస్తున్నారు. సొంత భవనం లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ స్థలంలో కూర్చొని విధులు నిర్వహించే పరిస్థితి ఏర్పడిందని ఆరోగ్య ఉపకేంద్రం వైద్య సిబ్బంది పేర్కొంటున్నారు.

ప్రభుత్వ భవనం దొరకక..

గ్రామంలో ప్రభుత్వ భవనాలు చూసుకొని అందులో వైద్య ఉపకేంద్రం (సబ్ సెంటర్) నిర్వహించాలని వైద్యశాఖ అధికారులు అంటున్న.. క్షేత్రస్థాయిలో మాత్రం దీనికి భిన్నంగా మారిందని పేర్కొంటున్నారు. ఊట్కూర్ ప్రభుత్వ భవనం కోసం ప్రయత్నించిన దొరకకపోవడంతో తప్పని పరిస్థితుల్లో అద్దె భవనంలో అద్దె సొంతంగా చెల్లించి అందులో వైద్య ఉపకేంద్రం (సబ్ సెంటర్) కొనసాగించే పరిస్థితి ఏర్పడిందని వైద్య ఉపకేంద్రం వైద్య సిబ్బంది పేర్కొంటున్నారు. ప్రతినెల అదే కట్టడం భారంగా మారిందని వాపోతున్నారు.

సొంత భవనాలు నిర్మించాలి..

ఉట్కూర్‌లో రెండు వైద్య ఉపకేంద్రాలకు (వైద్య సబ్ సెంటర్) సొంత భవనాలు ఏర్పాటు చేయాలని స్థానికులు వైద్య సిబ్బంది కోరుతున్నారు. ఏళ్ల తరబడి శిథిలావస్థలో ఉన్న భవనం. అలాగే అద్దె భవనంలో కొనసాగిస్తున్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని వెంటనే పాలకులు సంబంధిత అధికారులు స్పందించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ప్రసవాల సంఖ్య పెంచాలి : డీఎంహెచ్ఓ



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రసవాల సంఖ్య పెంచాలని డీఎంహెచ్ఓ డాక్టర్ సౌభాగ్యలక్ష్మి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖాదికారి కార్యాలయంలో డీఎం హెచ్ ఓ డా సౌభాగ్యలక్ష్మి సమక్షంలో శుక్రవారం అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యదికారులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం హెచ్ ఓ డాక్టర్ కె.సౌభాగ్య లక్ష్మి మాట్లడుతూ ప్రతి సబ్ సెంటర్ ఆశా కార్యకర్తలకు వారి టార్గెట్ జనాభాలో 1000 మందిలో 20 నుంచి 30 వరకు "Target couplesను ఆశలు తమ పరిదిలో ఉన్న అర్హులైన దంపతులను LMP Register ఆధారంగా పర్యవేక్షణ చేస్తూ వారు గర్భిణా లేదా అని Nikshay కిట్ ద్వారా తెలుసుకోవాలని సూచించారు. ANM లందరూ తమకు నిర్దేశించిన ఏఎన్సీ రిజిస్ట్రేషన్ ను 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఏఎన్సీలను నమోదు చేస్తున్నపుడు ఏమైనా ప్రమాద సంకేతాలు (High Risk causes) ఉన్నాయా లేదా అని నిర్దారించుకోవాలి తెలిపారు. అదేవిధంగా ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్యను పెంచాలని వైద్యాదికారులను ఆదేశించారు. క్యాన్సర్ రోగులకు సంబందించి ప్రతి పీహెచ్‌సీ ఓపీ చూసేటప్పుడు ఓరల్ క్యాన్సర్ పేషెంట్స్ ని గుర్తించాలని వివరించారు. బ్రెస్ట్ క్యాన్సర్, సర్వీకల్ క్యాన్సర్, లు ఎలా వ్యాపిస్తాయి అని వివరించారు, హృదయ సంబంద వ్యాదులు, చక్కెర వ్యాదులు ముఖ్యంగా ఆహారం, లైఫ్ స్టైల్ ద్వారా వస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో గోవిందరాజు ఎంపీహెచ్ఈఓ, శ్రీనివాసులు ఇన్‌చార్జీ డెమో, రాఘవేందర్, డీడీఎం, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన మధ్యాహ్నం భోజనం అందించాలి

- ఎం పీ ఓ ఎంఎల్ఎన్ రాజు



నవ తెలంగాణ - ఊట్కూర్

విద్యార్థులకు నాణ్యతతో కూడిన మధ్యాహ్నం భోజనం అందించాలని ఎం పీ ఓ యం ఎల్ ఎన్ రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర బాలికల పాఠశాల లో మధ్యా హ్నం భోజనాన్ని ఆయన పరిశీలించారు. అనం తరం పాఠశాలలో రిజిస్టర్ ను పరిశీలించి విద్యార్థుల సంఖ్య ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారు.. తదితర అంశాలను పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు తో వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల బృందంతో వంట నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనానికి వడ్డించాలని , ఎప్పుడైనా బియ్యం సరిగా లేకుంటే పాఠశాల ఉపాధ్యాయుల బృందం దృష్టికి తీసుకొని వెళ్లాలని ఉపాధ్యాయుల బృందం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి బియ్యాన్ని మార్చి వేరే బియ్యాన్ని ఇచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల బృందం పరిశీలించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతలో నాణ్యత పాటించే విధంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సూచనలు, సలహాలు ఇస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ మహిళలు సంఘాలుగా బలోపేతం కావలి



క్రిష్ణా : గ్రామీణ మహిళలకు అవగాహన కల్పించి, మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసే కార్యక్రమాన్ని మండలంలోని చేస్తున్నట్లు సెర్ప్ సంస్థగత నిర్మాణ డైరెక్టర్ నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆలంపల్లి, కుసుమూర్తి, గురజాల గ్రామంలో మహిళా సంఘాల ఏర్పాటు, ప్రోత్సాహం,బలోతం చేయడానికి 8 రోజులు ఆయా గ్రామాలకు వెళ్లి అవగాహన,శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. పాలమూరు మహా సమాఖ్య నుండి మహిళా సంఘ సభ్యులకు శిక్షణ ఇవ్వడానికి వచ్చిన రిసోర్స్ పర్సన్ లతో ఆయా గ్రామాల్లో సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా మహిళలకు అవగాహన కల్పించి గ్రామంలో సంఘంలో లేని మహిళలందరూ సంఘాలుగా ఏర్పాటు కావాలని అదేవిధంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వం పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ రవీందర్, అడిషనల్ డీఆర్డీఓ అంజయ్య, డీపీఎంస్ కరుణాకర్ , ఆనందం ఇన్చార్జి ఏపీఎం బసవరాజు, మహేంద్ర , జిల్లా సమైక్య అధ్యక్షులు చంద్రకళ , పీఆర్పీలు సంఘం సభ్యులు ఉన్నారు.

మహ నగరోత్సవం ప్రారంభం

- స్టాల్స్,ఫన్ గేమ్స్,సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు
- పట్టణ ప్రజల నుంచి విశేష స్పందన



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ పట్టణం లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న మన మహబూబ్ నగర్ మహా నగ రోత్సవంను మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి మహబూబ్ నగర్ పట్టణం లోని శిల్పారామం లో శుక్రవారం ప్రారంభించారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ కార్పొరేషన్ గా ఏర్పాటు అయిన సందర్భంగా రెండు రోజుల పాటు మార్కెట్ స్టాల్ లు ఏర్పాటు,ప్రభుత్వ స్టాల్ లు,ఫన్ గేమ్స్,సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మార్కెట్ స్టాల్ లను మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేం దిర బోయిలు పరిశీలించారు.తొలుత మున్సిపాలిటీ స్వచ్ఛ వాహనాలు ప్రారంభించారు. సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఓపెన్ ఆడిగిరియం లో నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలను శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేం దిర బోయి లు తిలకించారు. మహబూబ్ నగర్ పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మున్సిపాలిటీ గా ఉన్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృషి తో మహబూబ్ నగర్ కార్పొరేషన్ గా ఏర్పాటు చేయడం జరిగింది.మహబూబ్ నగర్ కార్పొరేషన్ అభివృద్ధి చేసేందుకు అందరూ చేయూత నివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాదితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

నవతెలంగాణ - నవాబ్ పేట

మండలంలోని పోమాల గ్రామానికి చెందిన ఊషమ్మగారి సందీప్ గౌడ్ గత కొన్ని రోజులు క్రితం అనారోగ్యంతో బాధపడుతూ వైద్యుల ఖర్చులను భారమై తన పేద కుటుంబం కావడంతో ప్రభుత్వ సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. వెంటనే రూ.60000ల సీఎంఆర్ఎఫ్ ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి మంజూరు చేసి చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా వారికి అందజేశారు. ఈ సందర్భంగా చెక్కు అందుకున్న వారు మాట్లాడుతూ నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండని,తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పేదలకు అనారోగ్యాల సమయంలో ఆర్థికంగా ఆదుకుంటున్నందుకు,రాష్ట్ర ప్రభుత్వానికి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డికి,మాజీ డీసీసీ అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీహరి సీనియర్ నాయకులు రమేష్ గౌడ్ నర్సింహులు ఎస్సీ సెల్ ప్రేమ్ చంద్ నిరంజన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేద్దాం

- ఎంపీడీవో జయరాం నాయక్

నవతెలంగాణ - నవాబ్ పేట

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి 286వ ఉత్సవాలను శనివారం ఘనంగా జరుపుకునేందుకు గిరిజన నాయకులు ఐకమత్యంతో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో జయరాం నాయక్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గిరిజన సేవాలాల్ ఉత్సవ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు .గిరిజన ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలను అధికారికంగా ప్రకటించిన సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మహనీయుల జయంతులను అధికారికంగా నిర్వహించి మహనీయుల ఆశయాలను గుర్తు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గిరిజన ప్రముఖులు రాజకీయ పార్టీ నాయకులు యువకులు మహిళలు సేవాలాల్ మహారాజ్ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దార్ శ్రీనివాసులు ఎంపీఓ బద్రు నాయక్ సేవాలాల్ మహారాజ్ కమిటీ నాయకులు నిల్యా నాయక్ తులసి రాం నాయక్ జాను నాయక్ శంకర్ నాయక్ భాస్కర్ నాయక్ తులసి రాం నాయక్ లక్ష్మణ్ నాయక్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
శనివారం | ఫిబ్రవరి 15, 2025 | www.navatelangana.com

మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

• అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మహా శివరాత్రి ఉత్సవాలపై సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి మార్చ్ 1వ తేదీ వరకు నిర్వహించే మహా శివరాత్రి ఉత్సవాలను ప్రతి ఏడాది మాదిరిగానే ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయ ఈ.ఓ. తహసీల్దార్, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు సమన్వయం చేసుకోని పనులను చేపట్టాలన్నారు. ఎందుకోసం ప్రత్యేకంగా ఓ వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రసాదం పంపిణీ కోసం ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, అంగ వైకల్యం ఉన్న భక్తులకు ప్రత్యేక సేవలు అందించాలని, క్యూలైన్లను క్రమంగా నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వీఐపీ సందర్శనల సమయంలో ప్రత్యేకంగా ప్రోటోకాల్ నిర్వహణకు సంబంధించిన చర్యలు చేపట్టాలని తహసిల్దార్‌కు సూచించారు. ప్రోటోకాల్ ప్రకారంగా భద్రత, ఇతర సౌకర్యాలను పర్యవేక్షిస్తూ అన్ని ఏర్పాట్లు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూసుకోవాలని తహసిల్దార్ కు ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ పరిసరాల పరిశుభ్రత, శానిటేషన్, త్రాగునీరు, లైటింగ్ వాటిపై దృష్టి పెట్టాలన్నారు. పుష్కరఘాట్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణకు, భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించాలని పోలీసుశాఖకు సూచించారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పట్టణంలో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆలయ పరిసరాల్లో 24 గంటలు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. అగ్నిమాపక యంత్రం సిద్ధంగా ఉంచాలని, ప్రధాన రహదారుల వెంట ప్రత్యేక ఆర్టీసీ బస్సులు అదనంగా నడపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్లు, భవనాల శాఖ రహదారులకు అవసరమైన చిన్న చిన్న మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. పర్యాటకులకు సక్రమమైన గదులు ఉండేలా ఏర్పాట్లు చేయాలని పర్యాటక శాఖ అధికారులను సూచించారు. పుష్కర ఘాట్ వద్ద ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు. ఆలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి పార్కింగ్, బార్కెడింగ్,క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. మహా శివరాత్రి ఉత్సవాలను భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా, అత్యుత్తమ నిర్వహణతో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమర్థంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, ఈ.ఓ పురేందర్, తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు, సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు గ్రామాలకు .. కాలువ నీరందించాలి

• కేటీదొడ్డి మండల రైతులు



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం చివరి ఆయకట్టు గ్రామాలకు తక్షణమే కాలువ నీరు అందించాలని కొండాపురం బీఆర్ఎస్ నాయకులు నక్క రవి , గాజుల కృష్ణ, అంజిరెడ్డి గ్రామాల రైతులు ఇరిగేషన్ అధికారులను కోరారు. కేటీదొడ్డి మండలంలోని చివరి ఆయకట్టు గ్రామాలైన గంగంపల్లి, వెంకటాపురం,కొండాపురం, ఇర్కికీ చెడు, గువ్వల దీన్నే, నందిని సాగునీరు అందడం లేదని తెలిపారు.తక్షణమే కాలువ నీళ్ల చివరి ఆయ కట్టుకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. లేదంటే రైతుల పక్షాన పోరాటం తప్పదని హెచ్చరించారు. మొదట నీళ్ల రావని చెప్తే రైతులు ఎవరూ కూడా పంటలు వేసేవారు కాదని తమ ప్రాంత రైతులు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వరి నాట్లు అయి పోయి మొదటి దఫ మందులు వేయడం జరిగిందని, ఇప్పుడు కాలువ నీళ్ల రాకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నష్టం జరిగితే చూస్తూ ఊరుకోం ఇప్పటి వరకు ఎండిన పంటలకు నష్టం పరిహారం అందించాలని, తక్షణమే సాగునీరు అందించాలని కోరారు.

పోస్ట్‌కార్డు ఉద్యమం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ ప్రియాంక గాంధీకి జోగులాంబ గద్వాల జిల్లా ప్రియదర్శిని మహిళా డిగ్రీ కాలేజ్, ఎంఎఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, ఎస్వీఎమ్ డిగ్రీ కాలేజీ విద్యార్థినులు ఉత్తరాలు పంపించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా 23 మే 2023 సరూర్‌నగర్ స్టేడియంలో యూత్ డిక్లరేషన్ పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించి 18 ఏళ్లు నిండిన ప్రతి అమ్మాయికి ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలు, మహిళలకు ఆర్థిక సహాయం రూ.2500 ఇస్తామని ప్రకటించారని అన్నారు. ఏఐసీసీ ప్రధానకార్యదర్శి ప్రియాంక గాంధీ మాయమాటలతో రాష్ట్రంలోని విద్యార్థినుల కుటుంబాలు కోటి ఆశలతో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గద్దెనెక్కి 14 నెలలు గడుస్తున్న ఉచిత స్కూటీపై ఊసెత్తడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీల హామీని సాధించే వరకు పోస్ట్ కార్డుల ద్వారా నిరసన తెలియజేసి పెద్దఎత్తున ఉద్యమించి విద్యార్థినులకు రావలసిన ఉచిత స్కూటీలు అందించేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడీ తీసుకువచ్చి సాధించు కుందామని అన్నారు.

నూతన గృహప్రవేశంలో.. ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ - ధరూర్

మండల కేంద్రంలోని దోర్నాల శివ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి కేటీదొడ్డి మండలం మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, ధరూర్ మండల వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో యువనాయకుడు నవీన్ రెడ్డి , ప్రభాకర్ , ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

15 లోపు నేతన్న పొదుపు పథకానికి దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ - జోగులంబ గద్వాల

"తెలంగాణ చేనేత అభయ హస్త పథకం" లో భాగంగా జిల్లాలోని చేనేత, మరమగ్గం, అనుబంధ కార్మికులు తెలంగాణ నేతన్న పొదుపు (పొదుపు నిధి) పథకంలో చేరుటకు ఈ నెల 15 చివరి తేదీ అని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత వృత్తిలో ఉన్న కార్మికులకు పొదుపు ,సాంఘిక భద్రత కల్పించడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేనేత కార్మికులు సహకార రంగము/ సహకారేతర రంగంలో ఉన్నటువంటి వారికి మరియు దాన్ని సంబంధిత రంగుల అద్దకం/ డిజైనింగ్/ వార్పింగ్ /వైండింగ్ మరియు సైజింగ్ చేసే అందరికీ ఈ పథకం వర్తిస్తుందన్నారు. 18 సంవత్సరాలు పైబడి కనీసం 50శాతం చేనేత వృత్తి నుంచి ఆదాయం పొందే కార్మికులకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి కార్మికుడు ప్రతినెల 15వ తేదీ లోపల తను సంపాదించిన వేతనం నుంచి 8శాతం ఆర్డీ - 1 కు జమ చేసుకోవాలని, తర్వాత ప్రభుత్వం నుంచి వచ్చే 16శాతం వేతనాలను సంబంధిత ఆర్డీ- 2 ఖాతాకు జమ చేయనున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితులలో ఆర్డీ డబ్బును 24 నెలల లోపు తీసుకొనుటకు అనుమతింపబడదని తెలిపారు. ఈ పథకంకు అర్హత కలిగిన చేనేత కళాకారులు, అనుబంధ కార్మికులు పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 15లోగా సహాయ, సంచాలకులు చేనేత, జౌళి శాఖ కార్యాలయంనకు సమర్పించాలని సూచించారు.

నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలి

• కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రస్తుత రబీ, రానున్న వేసవిలో నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా సరిపడా విద్యుత్ సరఫరా చేయుటకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు గాను అవసరమైన తక్షణ పనులను చేపట్టాలని సూచించారు. వివిధ రకాల పనులు చేపట్టుటకు దాదాపు రూ.50 కోట్లతో జిల్లా వ్యాప్తంగా, వివిధ అభివృద్ధి పనులను చేపట్టాల్సి ఉందన్నారు. వాటిలో ముఖ్యంగా అదనపు 33కేవీ, 11 కేవీ ఎల్‌టీ లైన్స్ వేయుటకు 33/11కేవీ సబ్ స్టేషన్‌లలో అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, పట్టణాలు, గ్రామాలలో అదనపు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలన్నారు. పనులను వేగవంతంగా చేపట్టి వేసవిలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఫిబ్రవరి మాసాంతం వరకు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత విద్యుత్ అధికారులను ఆదేశించారు. రబీ/వేసవిలో డిమాండు ఎక్కువ పెరిగే అవకాశం ఉన్నందున ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్. ఈ. తిరుపతి రావు, మూడు సబ్ డివిజన్ల అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్లు రమేష్ బాబు, గోవిందు, నవీన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బాగా పరిష్కారాల వివాదంలో..

అన్నను హత్య చేయించిన తమ్ముడు

• 48 గంటలలో హత్య కేసును ఛేదించి ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీస్‌లు

• నిందితుల వద్ద నుంచి ఒక కారు, మూడు కత్తులు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తేదీ 12.02.2025న రాత్రి సంధ్య పోగు చంద్రకళ భర్త సంధ్య పోగు రమేశ్(26), వృత్తి వ్యవసాయం, కులం ఎస్సీ, తనగల గ్రామం ప్రస్తుతం యాపదీన్నేగ్రామం అను వ్యక్తి శాంతీనగర్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి అదేరోజు సాయంత్రం మద్దూరు స్టేజి దగ్గర తన భర్త(రమేష్)ను గుర్తు తెలియని వాహనం టక్కర్ ఇవ్వగా చనిపోయాడు అని, అయితే గతంలో బాగా పరిష్కారాల వివాదంలో తన భర్తకు, భర్త తల్లి దండ్రులకు, అన్నాదమ్ములకు గొడవలు ఉన్నాయని తన భర్త ప్రమాదం పై అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదు ఇవ్వగా ఆమె ఫిర్యాదు మేరకు..శాంతి నగర్ పోలీసులు క్రైమ్ నెంబర్ 15/2025 యూఎస్ 103,109 r/w 3(5) బీఎన్ఎస్ కేసు నమోదు చేయగా శాంతినగర్ సీఐ టాటా బాబు దర్యాప్తు చేపట్టారు.

ముద్దాయిల వివరాలు..

ఏ-1 సంధ్యపోగు కిష్టన్న (మృతుడి తండ్రి) తండ్రి ఎర్రన్న, వయస్సు: 68 సంవత్సరాలు, కులం ఎస్సీ , వృత్తి వ్యవసాయం, గ్రామం తనగల

ఏ-2-(absconding)సంధ్యపోగు తీములమ్మ(మృతుడి తల్లి) భర్త కిష్టన్న(58) సంవత్సరాలు, కులం ఎస్సీ, వృత్తి వ్యవసాయం , గ్రామం తనగల.

ఏ- 3 సంధ్యపోగు గోపి(మృతుడి అన్న) తండ్రి కిష్టన్న , వయస్సు42 సంవత్సరాలు, కులం ఎస్సీ, వృత్తి వ్యవసాయం, గ్రామం తనగల.

ఏ- 4 సంధ్యపోగు మహేశ్(మృతుడి తమ్ముడు) తండ్రి కిష్టన్న (29) సంవత్సరాలు, కులం ఎస్సీ, వృత్తి మిర్చి వ్యాపారం . గ్రామం తనగల.

ఏ- 5 బోయ నర్సింహులు తండ్రి లింగన్న, వయసు-45, వృత్తి వ్యవసాయం, గ్రామం లింగాపురం, గట్టు మండలం.

ఏ- 6 బండమీది తిమ్మప్ప తండ్రి శాంతన్న, వయసు31,వృత్తి వ్యవసాయం, గ్రామం హిందువాసి, గట్టు మండలం.

ఏ- 7 బోయ నాగేంద్ర తండ్రి చిన్న తిమ్మప్ప, వయసు 32, వృత్తి వ్యవసాయం, గ్రామం బోయల గూడెం, గట్టు మండలం.

నేర విధానం..

ఏ- 1 సంధ్యపోగు కిష్టన్న కుమారులు అయిన ఏ- 3 గోపి, ఏ- 4 మహేశ్ లు ఆస్తి విషయంలో వీరి సోదరులు అయిన మృతుడు రమేశ్, మరో సోదరుడు తిమ్మప్పల తో గొడవపడుతుండేవారు. గత సంవత్సరంలో ఏ- 4 మహేశ్ మోటార్ సైకల్ పై వస్తుండగా సంధ్యాపోగు రమేశ్, మరో అన్న తిమ్మప్పలు ఏ- 4 మహేశ్ పై హత్యయత్నం చేయగా కేసులు నమోదైంది. ఎలగైన అన్న రమేశ్ ను చంపాలని ఏ- 4 మహేశ్ నిర్ణహించుకున్నాడు . ఈ విషయం అమ్మనాన్న లతో, మరో అన్న గోపితో చెప్పి పతకం ప్రకారం చంపాలని నిర్ణయించుకున్నారు. అందుకు మహేష్ తనకు పరిచయం ఉన్న బోయ నర్సింహులు కు విషయం చెప్పి తన అన్న రమేష్‌ను చంపితే లక్ష యాభై వేల ఆటో ఇస్తానని డీల్ ఒప్పందం చేసుకొని అందుకు మరో ఇద్దరు బండ మిది తిమ్మప్ప, బోయ నాగేంద్ర సహకారం తీసుకొని అందుకు ప్రత్యేక వేట కొడవళ్ల చేయించి రమేష్‌ను చంపాలని పతకం వేసుకున్నారు. అందులో భాగంగా వారం రోజుల కిందట మహేష్ అన్న రమేశ్ వెంకటపురం స్టేజ్ నుండి యాపదీన్నే కు వెళ్తుండగా బొలెరో తో డీ కొట్టి చంపుదాము అనుకున్నారు కుదరలేదు.మరల తేది: 12.02.2025 రోజున కోర్టు పని నిమిత్తం రమేష్ తన మమ సుధాకర్ తో కలిసి ఆలంపూర్ కు వెళ్లి యపదిన్నె గ్రామానికీ వస్తుండగా మహేష్, బోయ నరసింహులు ఒక కారులో వస్తూ, బోయ నరసింహులు బంధువులు అయిన బండమీద తిమ్మప్ప, బోయ నాగేంద్ర లు బొలీరో వాహనంలో అనుసరించి అనుకున్న ప్రాకారం మద్దూరు స్టేజీ దగ్గరా బొలెరో వాహనంతో రమేశ్ మోటార్ సైకల్ ను టక్కరివ్వగా, రమేశ్, వాళ్ల మామ సుధాకర్ లు రోడ్డు కింద పడగ, వెంటనే వెనుకల ఉన్న మహేశ్, బోయ నరసింహులు కార్ ఆపి దిగి, కింద పడిన రమేష్ పై మహేష్ ,బోయ నరసింహులు వెంట తెచ్చుకున్న వేట కొడవలితో రమేష్ గొంతు నరికి చంపారు. రమేష్ మామ సుధాకర్ పై దాడి చేశాక కింద పడిపోగ నిందితులు అదే కార్ లో అక్కడ నుంచి పారిపోయారు.

నేరాన్ని ఛేదించిన విధానం..

ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు.. వై.మోగిలయ్య, డీఎస్పీ గద్వాల స్వీయ పర్యవేక్షణలో టాటాబాబు సీఐ శాంతినగర్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు, ఇతర సాంకేతిక నైపుణ్యం ఆదారంగా నిందితులను గుర్తించి నమ్మదగిన సమాచారం మేరకు.. నిఘా ఉంచగా వారు అడ్వకేట్ కోసం హైదరాబాద్ కు కారులో పోతుండగా జాతీయ రహదారి పై జల్లపూర్ ఆర్టీఏ చెక్ పోస్ట్ దగ్గర శుక్రవారం మధ్యాహ్నం 02:00 గంటలకు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి ఒక కారు, ముడు కత్తులు,4 మొబైల్ ఫోన్ లు స్వాదినం చేసుకోవడం జరిగింది. ఈ కేసును ఛేదించడం లో ప్రతిభ చూపిన ఎస్ఐ అయిజ, ఎస్ఐ మనోపాడ్, సిబ్బంది వెంకప్ప హెచ్‌సీ-1118, యాకూబ్ హుస్సైన్ హెచ్‌సీ-948, అయ్యన్న పీసీ-1202, విష్ణు వర్ధన్ పీసీ -2192, ప్రసాద్ , పీసీ-2540, నబీరసూల్ పీసీ-2642, తులసి నాయుడు పీసీ-3124 లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా క్యాష్ రివార్డ్ తో అభినందించారు.

ఏసీబీకి చిక్కిన డీపీఓ, పంచాయతీ కార్యదర్శి

నవతెలంగాణ - జోగులంబ గద్వాల/ అలంపూర్



పుల్లూరు గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ రెడ్డి, గద్వాల జిల్లా పంచాయతీ సెక్రటరీ శ్యాంసుందర్ రూ.2 లక్షల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఉండవల్లి మండలంలోని పుల్లూరు గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ రెడ్డి, శుక్రవారం రెండు లక్షలు తీసుకుంటూ పట్టుబడ్డాడు. పుల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఓ వెంచర్ మేనేజర్‌తో రెండు లక్షల రూపాయలు తీసుకుంటున్నగా ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ తన సిబ్బందితో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు వెల్లడించారు. రెండు లక్షలు లంచం తీసుకోవడం వెనక డీపీవో శ్యామ్ సుందర్ పాత్ర ఉన్నట్లు అధికారులు గుర్తించారు. డీపీవో కార్యాలయంలో సోదాలు నిర్వహించారు.

రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ప్రతిభా పరీక్షల్లో గట్టు విద్యార్థి ఏ. శివమణి



నవతెలంగాణ - గట్టు

రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ ప్రతిభా పరీక్షలో నెగ్గిన గట్టు విద్యార్థి జిల్లా స్థాయిలో నిర్వహించిన ఇంగ్లీష్ ప్రతిభా పరీక్షలో ప్రథమ విజేతగా నిలిచి, అలాగే రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ప్రతిభా పరీక్షలో తనదైన ముద్రవేసి, గట్టు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి కీర్తి గడించి పెట్టిన ఏ. శివమణి విద్యార్థి కావడం హర్షణీయమని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన ఆంగ్ల కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులందరి సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారైన నల్లా రెడ్డి విద్యార్థినీ గైడ్ ఉపాధ్యాయుడు రమేష్‌ని ప్రశంసిస్తూ, ప్రశంసా పత్రాన్ని విద్యార్థికి బహు కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటివి ఇంకా విద్యార్థి పాల్గొని పాఠశాలకు పేరు తీసుకురావాలని అన్నారు. ఈ పోటీలో జిల్లాలోని 13 మండలాల ప్రథమ, ద్వితీయ విజేతలు పోటీదారులు పాల్గొనగా తమ పాఠశాలకు అగ్రస్థానం దక్కిందన్నారు. ఈ విధంగా మండల స్థాయిలోనూ, జిల్లాస్థాయిలోనూ నిర్వహించే పోటీ పరీక్షలలో ప్రతిభను కనపరిచి ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానానికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, రాజేష్, ఇంద్రసేన గౌడ్, నాగరాజు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష



గట్టు : మండల పరిషత్ కార్యాలయంలోని శుక్రవారం ఎంపీడీవో చెన్నయ్య ఆధ్వ ర్యంలో శుక్రవారం మండ లంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధామీ పనులపై ఐదు నెలల ప్రణాళిక పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాలలోని పనులు మార్చి 31 లోపు మిగిలిన పనులు పూర్తిచేయాలని అన్నారు. ముఖ్యంగా ఉపాధి హామీలపై గ్రామా లలోని ఈకుడు గుంతలు సోఫిట్లు కోళ్ల ఫారం పంప్ హౌస్ సోఫిట్ క్యాటరి షెడ్ వీటి పైన పనులు ఎంతవరకు జరిగిన ఎంత పెండింగ్ ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. మార్చి 31 వరకు మిగిలిన పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. అంతేకాకుండా మార్చి 31 వరకు ఉపాధి హామీ కూలి పనులు కల్పించాలని అన్నారు. అంటే ప్రతిరోజు 570 మందికి కూలి పనులు కల్పించాలని అన్నారు.

పుల్వామా అమరవీరులకు ఘన నివాళి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పీజీ సెంటర్ గద్వాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో 14 ఫిబ్రవరి 2019 న అసువులు బాసిన అమర వీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుల్వమా అమరుల చిత్రపటాలకు, పూలమాలతో అలంకరించి మౌనం పాటించి నివాళులర్పించారు. పీజీ సెంటర్ గద్వాల, ప్రిన్సిపాల్ డా. చవ్వా వెంకట్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14న జమ్ము శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద దడులు జరపగా అ దాడిలో మన సైనికులు మరణించారు. మన దేశం కోసం సైనికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశాన్ని రక్షించడం వల్ల స్వేచ్ఛ వాయువులు పిలుస్తూ సంతోషంగా జీవనం గడుపుతున్న మన్నారు. అలాంటి వీర జవాన్లకు ఘన నివాళులు అర్పిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు బండర పల్లి అరవింద్, డా. మంగళగిరి శ్రీనివాసులు, డా. గోపినాథ్ రాథోడ్, డా. మహేందర్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండలం నీలహళ్లి గ్రామంలో సర్వే నంబర్ 338 ఈ 1/1/1 గల నాలుగు ఎకరాల 12 గుట్టల భూమిని గతంలో పశువుల దొడ్ల కొరకు అట్టి యజమాని అయిన వడ్డే ఎల్లప్ప ధర్మన్న అనే వ్యక్తీ నుంచి అదే గ్రామానికి చెందిన మిడిదొడ్డి తిమ్మప్ప గరిమిరెడ్డి నడ్డి రంగప్ప బాపని నరసింహులు, ఓబులప్ప చిన్న మునెప్ప సొంటి రంగప్ప, అనేవారికి అట్టి భూమిని పశువుల దొడ్ల కోసం గ్రామ పెద్దల సమక్షంలో రాతపూర్వకంగా సాదా బైనామా ప్రకారంగా కొనుగోలు చేసుకున్నారు. అయితే గుట్టు చప్పుడు కాకుండా మాకు రావాల్సిన భూమిని ఇతరులకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్న విషయం తెలుసుకున్న బాధితులు ధరూర్ తహసిల్దార్ భూపాల్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

నిరుద్యోగులకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఉపయోగకరం

• జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ టీ. రామలింగేశ్వర గౌడ్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పనలో నిరుద్యోగులకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్ యాప్) ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ టీ. రామలింగేశ్వర గౌడ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ జిల్లా కమిటీ డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు నిరంతర ఉపాధి అవకాశాలను కల్పించేందుకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ ఎంప్లాయి మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ డీఈఈటీను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు.ఈ వినూత్న ఏఐ ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫారమ్ యువత నైపుణ్యాలను గుర్తించి, అర్హతలకు అనుగుణంగా ప్రైవేట్ రంగ ఉద్యోగాలను సూచించడం ద్వారా ఉద్యోగార్థులు ,పరిశ్రమలకు కీలక వారధిగా పనిచేస్తుందని తెలిపారు. డీఈఈటీ ద్వారా ఉద్యోగార్థులకు రెజ్యూమె తయారీ మార్గదర్శనం, స్థానం ఆధారంగా ఉద్యోగ నోటిఫికేషన్లు, ఇంటర్న్‌షిప్, అప్రెంటిస్‌షిప్ అవకాశాల హైలైట్, జాబ్ మేళాల నిర్వహణ వంటి సేవలు అందించబడు తుందని అన్నారు.వెబ్‌సైట్, ఆండ్రాయిడ్, ఐఓఎస్ అప్లికేషన్‌ల ద్వారా ఎన్‌రోల్ మెంట్, జాబ్ పోస్టింగ్‌లు, జాబ్ అలర్ట్‌లు, హెచ్ ఆర్‌లతో చాట్‌లు, ఇంటర్వ్యూలు వంటి ఫీచర్లను ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఐ.టి.ఐ, పాలిటెక్నిక్,డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ,ఇతర ఉపాధి కోర్సులు చదివిన విద్యార్థులు డీఈఈటీలో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా ప్రభుత్వ/ప్రైవేటు రంగంలో ఉపాధి పొందే అవకాశాలు మెరుగు అవుతాయని అన్నారు.జిల్లాలో ఉన్న ఐటిఐ కళాశాల,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాసైన విద్యార్థుల వివరాలను డీఈఈటీలో నమోదయ్యేలా చూడాలని అన్నారు. ఈ యాప్ గురించి విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. డీఈఈటీ యాప్‌లో కళాశాల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకునేలా అధికారులు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ టి. రామ్మోహన్, ఐటీఐ ప్రిన్సిపాల్ ఎస్.వి.వి. సత్యనారాయణ,జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ డా. ప్రియాంక,అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ పీ.జె. మహేష్ కుమార్, అడిషనల్ డీఆర్‌డీఓ నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యంలో.. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

నవతెలంగాణ - ధరూర్

మండలంలోని పచర్ల గ్రామంలో సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి కుమారుడిని పెళ్లికొడుకు వేడుకకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ ఏఎంసి చైర్మన్ గడ్డం కృష్ణ రెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, గోపిరెడ్డి, శ్రీనివాసులు, నాగేంద్ర యాదవ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో నీటి సరఫరా బంద్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రేవులపల్లి, ధరూర్ మండలంలో నీటి శుద్ధి కర్మాగారం శుభ్రపరచడం జరుగుతున్నది. శనివారం నీటి సరఫరా ఉండదని, ఆ తర్వాత యధావిధిగా నీటి సరఫరా చేస్తున్నట్లు మిషన్ భగీరథ గ్రిడ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. రవిచంద్రకుమార్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.